بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపుటి 1

సంచిక 38

వార పత్రిక

# బదర్

ఖాదియాన్

The Weekly BADAR Qadian TELUGU

వార్షిక చందా 300/-రూ॥

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

www.akhbarbadrqadian.in

24 నవంబర్ 2016, 23 సఫర్ 1438 హి.ఖ, 24 నభువ్వత్ 1395, హి.శ,


## అహ్మదియ్యా వార్తలు

సయ్యిద్నా హజ్రత్ అమీరుల్ మొమినీన్ అయ్యదహు తాలా బినస్రిహిల్ అజీజ్ అల్లాహ్ తాలా దయతో క్షేమంగానే యున్నారు. అల్‌హందులిల్లాహ్.

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ ఆయురారోగ్యము, ఉన్నత ఆశయాల సాధన, ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు కొనసాగించ గలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచు సహాయ, సహకారాము అందించుగాక! (ఆమీన్)

**యదార్థమేమనగా ఆమోదితులతో అల్లాహ్ తఆలా వ్యవహారము మిత్రుత్వముగా యుండును.**

**ఒక సారి అతడు వారి దుఆలను ఆమోదించును, మరొకసారి తన ఇష్టమును వారితో ఒప్పించును.**

**(ఉపదేశములు : హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం)**

"ఆమోదితుల అధిక దుఆలు స్వీకరించబడునను విషయము పూర్తిగా నిజమైనదే. దుఆల ఆమోదమే వారి ఒక పెద్ద మహిమగా యుండును. ఏదేని ఒక ఆపద సమయంలో వారి హృదయములో గట్టిగా వ్యాకులత ఏర్పడినప్పుడు ఆ గట్టి వ్యాకులత స్థితిలో వారు తమ దేవుని వైపు దృష్టి సారింతురు. దేవుడు వారి (మాటలను) వినును. అప్పుడు వారి హస్తము దైవ హస్తమగును. దేవుడు ఒక దాగి యున్న నిధి. సంపూర్ణ ఆమోదితుల ద్వారా తన ముఖమును చూపును. అతని ఆమోదితులు ఇబ్బందికి గురి చేయబడినప్పుడే దేవుని సంకేతము బహిర్గతమగును. హద్దులు దాటి వారు ఇబ్బంది పెట్టబడినప్పుడు అల్లాహ్
సంకేతము సమీపములోనే కాక ద్వారమున యున్నదని గ్రహించుము......

ఆమోదితుల ప్రతి దుఆ స్వీకరించబడునను ఆలోచన కూడ పూర్తిగా పొరపాటను విషయమును గుర్తుంచుకోవలెను. యదార్థమేమనగా ఆమోదితులతో అల్లాహ్ తఆలా వ్యవహారము మిత్రుత్వముగా యుండును. ఒక సారి అతడు వారి దుఆలను ఆమోదించును, మరొకసారి తన ఇష్టమును వారితో ఒప్పించును. మిత్రుత్వములో ఇటులనే జరుగునని మీరు చూచెదరు. ఒక్కో సారి ఒక మిత్రుడు తన మిత్రుని మాటను వినును. అతని ఇష్టానుసారము పని చేయును. రెండవ సమయము వచ్చినప్పుడు తన మాటను కూడ అతనితో ఒప్పించును. దీనిని అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో సూచించెను. ఒక చోట పవిత్ర ఖుర్‌ఆన్‌లో విశ్వాసుల దుఆల ఆమోదమునకు వాగ్దానము చేయుచు ఇట్లనెను. اُدۡعُوۡنِیۡۤ اَسۡتَجِبۡ لَکُمۡ అనగా మీరు నన్ను అడుగుము నేను మీ దుఆలను ఆమోదింతును. రెండవ చోట తను దింపిన నిర్ణయము పట్ల సంతోషము, రాజీని వ్యక్త పరచవలెనని ఇట్లనెను.

وَلَنَبۡلُوَنَّکُمۡ بِشَیۡءٍ مِّنَ الۡخَوۡفِ وَالۡجُوۡعِ وَنَقۡصٍ مِّنَ
الۡاَمۡوَالِ وَالۡاَنۡفُسِ وَالثَّمَرٰتِ ؕ وَبَشِّرِ الصّٰبِرِیۡنَ۝ الَّذِیۡنَ اِذَاۤ
اَصَابَتۡہُمۡ مُّصِیۡبَۃٌ ۙ قَالُوۡۤا اِنَّا لِلّٰہِ وَاِنَّاۤ اِلَیۡہِ رٰجِعُوۡنَ۝

ఈ రెండు సూక్తులను ఒక చోట చదివినచో దుఆల గురించి అల్లాహ్ తాలా సాంప్రదాయము, పోషకుని దాసుని మధ్య గల బంధమును తెలుసుకోవచ్చును.

నేను మరల వ్రాయుటను సమంజసముగా భావించుచున్నాను. ఈ పత్రికలో మూడవ స్థాయి సంపూర్ణ విశ్వాసము, పరిపూర్ణ ప్రేమ గురించి ప్రస్తావించబడినదో అందులోని అధిక విషయములలో ఇతరులు కూడ భాగస్వాములని ఒక అవివేకి భావించకూడదు. ఇతరులకు కూడ స్వప్నములు రావచ్చును. సత్య స్వప్నములు అందవచ్చును. దైవవాణీలు అందును. అలాంటప్పుడు తేడా ఏమున్నది.

ఈ సందేహాల సమాధానము ఏమనగా మేము పదే పదే వ్రాసినాము. మరల మేము చెప్పుచున్నాము. ఆమోదిత, ఆమోదితేతరుల మధ్య చాలా తేడా యున్నది. కొంత మేరకు ఈ పత్రికలో కూడ ప్రస్తావించనైనది. కాని ఆకాశ సంకేతముల పరంగా పవిత్రుని కాంతులలో లీనము చేయబడు, ప్రేమాగ్నితో వారి మానసిక కోరికలను దహనం చేయబడిన దైవామోదితుల తమ ప్రతి స్థాయిలో అనగా ఆచరణ, సంప్రదాయములో ఇతరులను జయింతురు. అసాధారణ రీతిలో దైవ సహాయ, సహకార సంకేతము అధికంగా వారి కొరకు బహిర్గతమగును. ప్రపంచములో వారికి సాటి ప్రవేశపెట్టే ధైర్యము మరొకరికి యుండదు.

ఆకాశ సంకేతముల నుండి భాగము పొందు వారు మూడు రకాలని మేము ప్రస్తావించినాము. ప్రథమం: తమలో ఎలాంటి పరిణతి లేకున్నను, అల్లాహ్ తాలాతో ఎలాంటి సంబంధము లేకున్నను కేవలం మేధస్సు పరంగా వారికి కొన్ని సత్య స్వప్నములు వచ్చును. నిజమైన సత్యస్వప్నములు అందును. వాటిలో ఎలాంటి ఆమోదిత, ప్రేమపూర్వక లక్షణములుండవు. వాటితో ఎలాంటి ప్రయోజనము వారి ఉనికికి కలుగదు. వేలాది దుష్కార్యులు, దుర్మార్గులు, పాపిస్టులు, నేరస్తులు ఇటువంటి దుర్గంధ స్వప్నములు, సువార్తవాణీలలో భాగస్వాములగుదురు. ఈ స్వప్నములు, సత్యస్వప్నములు అందినను వారి ప్రవర్తన ప్రశంసనీయము కాదు. .... ప్రపంచముతో భయపడినంత దేవునితో భయపడరు. దుర్మార్గులతో దూరముండలేరు. పెద్ద వ్యక్తికి కోపము తెప్పించే అవకాశమున్న ఎటువంటి నిజమైన సాక్ష్యము ఇవ్వలేరు.ధార్మిక విషయములలో అతి అలసత్వము, బద్ధకము వారిలో యుండును. ప్రపంచ సుఖ, దుఃఖాలలో దివారాత్రులు మునిగితేలుదురు. ఉద్దేశపూర్వకముగా అబద్ధమును బలపరతురు. సత్యమును వీడుదురు. అడుగడుగున అవినీతికి పాల్పడుదురు. వీరిలో కొందరు ఒక అడుగు ముందుకేసి పాపములు, నేరముల నుండి దూరముండరు. ప్రపంచమును సంపాదించుటకు ప్రతి అక్రమ పని చేయుదురు. కొందరి ప్రవర్తన స్థితి కూడ చాలా దుష్టముగా యుండును. నిరాశ, లోభితనము, గర్వము, అహంకార విగ్రహములుగా యుందురు. తుచ్ఛ పనులు చేయుదురు. వివిధ సిగ్గుమాలిన దుష్టత్వములు వారిలో యుండును. విచిత్రమేమనగా వారిలో కొందరికి దుష్టస్వప్నములు వచ్చును. అవి నిజము కూడ అగును. ఒక రకంగా వారి మేధస్సు సన్నద్ధత దుష్ట, శాపిత స్వప్నముల కొరకే పుట్టించబడును. తమ ప్రాపంచికము మెరుగు పడుటకు, తమ కోరికలు పూర్తి అగుటకు తమ కొరకు మంచి స్వప్నము చూడలేరు. ఇతరుల పట్ల శుభావార్త అగు స్వప్నములు చూడలేరు. వీటి స్వప్నముల పరిస్థితి మూడు రకాలలో ఒక శారీరక ఉదాహరణను పోలియుండును. అనగా ఒక వ్యక్తి దూరము నుండి అగ్ని పొగను చూడును. కాని అగ్ని కాంతిని చూడడు. అగ్ని వేడిని కూడ గుర్తించడు. ఎందుకనగా వీరు దేవునితో పూర్తిగా దూరముందురు. అధ్యాత్మిక విషయములలో ఒక పొగ మాత్రమే వారి అదృష్టములో యుండును. దానితో ఎలాంటి కాంతి లభించదు.

సువార్త వాణి పొందు రెండవ రకం వారు దేవునితో కొంత సంబంధము కలిగియుందురు. కాని సంపూర్ణ సంబంధముండదు. వీరి స్వప్నములు, సువార్తవాణీల స్థితి శారీరక దృశ్యమును తలపించును. ఒక వ్యక్తి చీకటి రాత్రి, తీవ్ర చలి రాత్రిలో దూరము నుండి ఒక అగ్ని జ్యోతిని చూడును. ఈ చూడడంతో అతనికి ఏ మేరకు లబ్ది కలుగుననగా బొందలు, ముల్లులు, రాళ్లు, సర్పములు, మృగాలు యున్న దారి నుండి వారు దూరముందురు. కాని ఈ జ్యోతి అతన్ని చలి, వినాశనము నుండి రక్షించలేదు. అతడు అగ్ని వేడి గుండము వరకు చేరనిచో చీకటిలో నాశనమగు వాని వలె నాశనమగును.

సువార్తవాణి, స్వప్నములు పొందు మూడవ రకం వారి స్వప్నములు, సువార్తవాణీల ఒక శారీరక దృశ్యమును పోలియుందురు. ఒక వ్యక్తి చీకటి, తీవ్ర చలి గల రాత్రిలో అగ్ని సంపూర్ణ జ్యోతిని చూడడమే కాక అందులో నడుచును, దాని వేడి గుండములో ప్రవేశించి చలి నష్టము నుండి రక్షింపబడును. మానసిక కోరికల చొక్కాను దైవ ప్రేమలో దహనం చేసినవారు, అల్లాహ్ తాలా కొరకు కఠిన జీవితమును ఎన్నుకొనిన వారు ఈ స్థాయికి చేరుకొందురు. వచ్చే మరణమును ముందే చూచెదరు. పరుగెత్తి ఆ మరణమును స్వీకరింతురు. దైవమార్గములో ప్రతి బాధను స్వీకరింతురు. దేవుని కొరకు తమ మనసు శత్రువులై దానికి విరుద్ధముగా ప్రయత్నించి దైవదూతలు కూడ వీరి ఈ విశ్వాసమును చూచి ఆశ్చర్యము, విచిత్రములో పడే విధముగా విశ్వాస శక్తిని చూపుదురు. వారు ఆధ్యాత్మిక వీరులు. షైతాన్ దాడులన్ని వీరి ఆధ్యాత్మిక శక్తికెదుట విఫలమగును. వారు విశ్వసనీయ పురుషులగుదురు. ప్రాపంచిక రుచుల దృశ్యములు వారిని మార్గభ్రష్టులుగా చేయలేవు. సంతానము ప్రేమ, భార్య సంబంధము వారిని నిజమైన ప్రేమికునితో దూరము చేయలేదు. సంక్షిప్తముగా ఏ బాధ వారిని భయపెట్టలేదు, ఏదేని మానసిక కోరిక వారిని దేవునితో విడదీయలేదు, ఏ బంధము అల్లాహ్ తాలాతో గల బంధములో అంతరాయం కలిగించలేదు"

*(హఖీఖతుల్ వహీ రుహాని ఖజాయిన్, సం॥ 22, పు॥ 20-24)*


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

## సంపాదకీయం:–

అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ నోటితో పలికించిన సూక్తి పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఉన్నదను విషయమును గుర్తుంచుకొనవలెను. وَاَوْصٰنِیْ بِالصَّلٰوۃِ وَالزَّکٰوۃِ مَا دُمْتُ حَیًّا ○ وَّبَرًّا بِوَالِدَتِیْ నీ జీవిత తుది శ్వాస వరకు ఆరాధనలు కొనసాగించుము, దానములు చేయుము, మరియు నీ మాతృమూర్తిని సేవించుకొనుము అని అల్లాహ్ ఆదేశించినట్లు హజ్రత్ మసీహ్ తెల్పెను. ఇప్పుడు చెప్పండి ఈ విధులన్నింటిని ఆకాశంపై నెరవేర్చుట సాధ్యమేనా. కావున ఏ వ్యక్తి హజ్రత్ మసీహ్ విషయంలో అతను తన శరీరంతో పాటు ఆకాశంపైకి వెళ్ళినాడని విశ్వసించుతాడో అతడు పైన పేర్కొనిన సూక్తి ప్రకారం ఈ విషయమును కూడ హజ్రత్ మసీహ్ విషయంలో అంగీకరించవలసి యుంటుంది అది ఏమనగా తౌరాత్ మరియు ఇన్‌జీల్‌లో మానవుని కొరకు నిర్దేశించబడిన ఆజ్ఞలన్నియు నేడు కూడ హజ్రత్ మసీహ్ నెరవేర్చవలసి యుంటుంది. వాస్తవానికి ఇది అసాధ్యమైన పని. ఆశ్చర్యకరమైన విషయం ఏమనగా ఒక వైపు అల్లాహ్ తాలా ఓ ఈసా! నీ జీవితమంతయు నీ తల్లి సేవకు అర్పించుము అని ఆదేశిస్తూనే మరో వైపు ఈసా సజీవంగా ఉండగానే అతనిని అతని తల్లి నుండి దూరం చేయడం జరిగినది. అంతేగాక జీవితమంతయు విధి దానము చెల్లించుమని ఆదేశిస్తూనే అతను సజీవంగా ఉండగానే అతనిని విధి దానము చెల్లించలేని, మరియు విధి దానము చెల్లించుమని ఇతరులకు కూడ బోధించలేనటువంటి ప్రాంతమునకు తీసుకెళ్ళెను. ప్రార్ధనలు సల్పుము అని హితబోధ చేసి, విశ్వాస సమూహాల నుండి దూరం చేసెను. వాస్తవానికి ప్రార్ధనలను పరిపూర్ణం చేయుటకు వారి సహచర్యం తప్పనిసరిగా ఉండవలసినది. ఇలా తీసుకెళ్ళడం వలన జరిగే నష్టాలలో అధికంగా ఆచరణలను వీడడం, మానవ సేవలను నిర్లక్ష్యమించడం, మంచిని ప్రోత్సహిస్తు, చెడును నిర్మూలించడం వంటివి కనుమరు గవడం కాకుండ మరేదైన ప్రయోజనం చేకూరినదా ఒకవేళ అతను ఈ 1891 సం॥లు భూమి పైనే ఉన్నచో అతని ఉనికిలో గల అధ్భుతములన్నింటితో మానవకోటికి సకల ప్రయేజనములు చేకూరి ఉండేవి. కాని అతను పైకి వెళ్ళడం వలన అతని సమాజం మార్గభ్రష్టులుగా మారడం, ప్రవక్తలు నెరవేర్చవలసిన బాధ్యతలు మరిపింప జేయడంగాక మరే ఫలితము నిచ్చెను.

అదే విధముగా పవిత్ర ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ తాలా తెల్పినట్లు ఏ మానవునికి కూడ అన్నపానీయములు సేవించకున్నను సజీవంగా నుండే శరీరాన్ని ప్రసాదించ లేదు, అను సూక్తిని పరిశీలించినచో మన వ్యతిరేకుల అభిమతం ప్రకారం నేడు కూడ ఈసా ఆకాశంపై అన్నపానీయములు సేవించుచు, విసర్జనలు చేయు చున్నాడని, అలాగే మానవ నిత్యఅవసరాలు ఉదా॥ దుస్తువులు, పాత్రలు మొ॥ వారి వద్ద కలవని విశ్వసించవలసి యుంటుంది. కాని ఇవన్నియు ఖుర్‌ఆన్, హదీస్‌ల ద్వారా నిరూపించగలరా? ఏ మాత్రం సాధ్యం కాదు. చివరికి మన వ్యతిరేకులు ఏ విధముగానైతే వారు ఆకాశంపై జీవనం కొనసాగించుచున్నారో అది మానవ జీవన విధానానికి అతీతమైనదని, భూమిపై నివసిస్తున్న సగటు మానవుని కాలకృత్యాలన్ని వారి నుండి దూరంచేయబడినవి, అంతేగాక వారికి ప్రసాదించిన శరీరం అన్నపాణీయముల సేవనకు, దుస్తువుల సేకరణకు, మలమూత్ర విసర్జణలకు అతీతమైనదనియు, అన్నింటిని మించి భూమిపైగల మానవ శరీరంపై ప్రభావం చూపినట్లు వారికి ప్రసాదించిన శరీరంపై కాలం ఎలాంటి ప్రభావం చూపదని, మరియు వారికి ఏలాంటి ఆజ్ఞలను పాటించవలసిన అవసరం లేదని సమాధానం ఇచ్చెదరు. అందుకు సమాధానం ఏమనగా ఆ మట్టి శరీరములు ఏనాటి వరకు జీవనను కల్గియుంటాయె ఆనాటి వరకు ఈ పరికరాల నుండి వేరుచేయబడవని అల్లాహ్ తాలా స్పష్టంగా తెలియ పర్చడం జరిగినది. అల్లాహ్ తాలా తెలిపినట్లు وَمَا جَعَلْنٰهُمْ جَسَدًا لَّا یَاْكُلُوْنَ الطَّعَامَ తో బహిర్గతమగునది ఏమనగా ఈ సూక్తిలో భాగం అనగా సమస్తం అని అర్ధం. అనగా ఏ ప్రవక్త శరీరం కూడ అన్నపాణీయములు లేకున్నను సజీవంగా నుండునట్లు రూపకల్పన చేయబడలేదు. కాని ఈ సంధర్భములో అన్న పాణీయములతో ముడిపడి ఉన్న అవసరాలన్నింటిని కూడ సూచన ప్రాయంగా తెల్పడం జరిగినది. కావున మరియమ్మ కుమారుడు మసీహ్ ఈ మట్టి శరీరంతో ఆకాశంపైకి వెళ్ళినచో అతను కూడ అన్న అన్న పాణీయములు సేవించడం, మలమూత్ర విసర్జన వంటి అవసరాలు తీర్చుకోవడం కూడ తప్పనిసరై యుండును. ఏందుకనగా దైవ గ్రంధములో అసత్యముండదు. వాస్తవమేమనగా హజ్రత్ మసీహ్ ఈ మట్టి శరీరంతో ఆకాశంపైకి వెళ్ళలేదు, అతని మట్టి శరీరం ఈ నేలలోనే సమాధి చేయబడినది, మరియు వారికి అన్నపాణియాల అవసరం లేని ఒక దివ్యమైన శరీరాన్ని ప్రసాదించడం జరిగినది, పవిత్రులకు ప్రసాదించబడు విధముగా ఆ శరీరంతోనే వారు ఆకాశానికి వెళ్ళారని మీరు సంభోదించినచో, ప్రముఖులారా! దీనినే మరణం అందురు. చివరికి మీరు ఈ విషయాన్ని అంగీకరించారు. అదే విధముగా సత్పుర్షులందరికి వారి మరణం తదుపరి ఒక కాంతిని ప్రసాదించడం జరుగుతుంది, వారు పొందిన ఆ కాంతియే వారి శరీరం వలె మారుతుంది. అప్పుడే వారు దాని ద్వారా ఆకాశం వైపునకు వెళ్ళడం జరుగుతుందనునదే మా అభిమతం కూడ, ఈ విషయమునే అల్లాహ్ ఈ విధముగా సూచించడం జరిగినది. اِلَیْهِ یَصْعَدُ الْكَلِمُ الطَّیِّبُ وَالْعَمَلُ الصَّالِحُ یَرْفَعُهٗ అనగా కాంతినివ్వబడిన పవిత్ర ఆత్మలు అల్లాహ్ ఆస్థానం కొరకు వేచియుండగా, సత్కార్యములు వాటిని ఉ పరితలంవైపు తీసుకెళ్ళును. అనగా ఎంత అధికముగా సత్కార్యములు చేయుదురో అంత త్వరగా దైవ సన్నిధిని చేరుకొనును

(రుహానిఖజాయిన్‌సంపుటి; 3, పుట; 331–333)

---

**నూరుల్ ఇస్లాం సేవలు**

ప్రతి రోజు ఉ॥ 9:00 నుండి రాత్రి 11:00 వరకు

ప్రతి శుక్రవారము సెలవు

టోల్ ఫ్రీ నెంబర్ : 1800 3010 2131

ఈ టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించుచు జమాఅతే అహ్మదియ్యను గూర్చి వివరములు తెలుసుకోగలరు.

web: www.alislam.org, www.ahmadiyyamuslimjama

---

**122 వ వార్షిక సభ ఖాదియాన్ (ప్రారంభించి 125 సంవత్సరములు)**

**26, 27, 28 డిసంబర్ 2016 తేదీలలో జరుగును. ఇన్షాఅల్లాహ్**

122 వ వార్షిక సభ ఖాదియాన్ కొరకు 26, 27, 28 డిసెంబర్ 2016 సోమవారము, మంగళవారము, బుధవారములను సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మునిమీన్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ ఆమోదించిరి. కనుక ఇప్పటి నుండే జమాఅత్ సభ్యులు ఈ శు భకరమైన సభలో పాల్గొనుటకు సంకల్పించి దుఆలతో సన్నాహాలు మొదలుపెట్టగలరు. ఈ దైవ సభతో సంపూర్ణ రీతిలో ప్రయోజనము పొందు అనుగ్రహము అల్లాహ్ తఆలా మనందరికి కల్పించుగాక! ఈ సభ శుభప్రదము, విజయవంతమగుటకు సత్య స్వభావికులు మార్గ దర్శనము పొందుటకు కారణమగుటకు ప్రార్ధనలు కొనసాగించగలరు. జజాకుముల్లాహ్.

*(నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్ మర్కజియ్య ఖాదియాన్)*

# జుమా ప్రసంగము

ప్రపంచములోకి అడుగిడిన ప్రతి ఒక్కరు ఏదో ఒక రోజు ఇక్కడి నుండి వెళ్లవలసినదే. కాని అల్లాహ్ తాలా యొక్క ధర్మమునకు, అతని ప్రాణకోటికి సేవలందించు భాగ్యమును పొందినవారు అదృష్టవంతులు.

బషీర్ రఫీఖ్ ఖాన్ గారు ఒక ముభల్లిఘ్‌గా సుదీర్ఘ కాలం వరకు జమాఅత్‌కు సేవలందించిరి. అనంతరం వివిధ నిర్వహణ కార్యములలో కూడ వారు నియమితులైరి. ఎంతో చాకచక్యముగా తమ విధులను నిర్వహించేవారు. 11 అక్టోబర్ 2016 తేదిన సుమారు 85 సంవత్సరాల వయస్సులో లండన్‌లో మృతి చెందిరి. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్.

వీరి తండ్రి గారిని గూర్చి హజ్రత్ మిర్జా తాహిర్ అహ్మద్ నాలుగవ ఖలీఫా రహ్మహుల్లాహ్ గారు ఒక లేఖను బషీర్ ఖాన్ గారికి ఇట్లు వ్రాసిరి. " మీరు వ్రాసే ప్రతీ లేఖ మీ పూర్వీకులైన మీ తండ్రిగారిని గుర్తుచేస్తు, వారి కొరకు దుఆ చేయునట్లు ప్రేరేపించు విధముగా ఉంటుంది. ఆచరణలో, వాక్కులో ఎలాంటి భేదా భిప్రాయము కనిపించదు. స్వచ్ఛతకు, సత్యతకు వారు నిలువెత్తు నిదర్శనము. ఇవి ఒక అహ్మదియుని, ఒక విశ్వాసునిలో ఉండవలసిన ప్రత్యేకతలు."

నేను ప్రస్తావించదల్చిన మరొకరు గౌ॥ డా॥ నుస్రత్ జహాం మాలిక్ గారు. వీరు హజ్రత్ మౌలానా అబ్దుల్ మాలిక్ ఖాన్ గారి కుమార్తే, అక్టోబర్ 11, 2016 తేదిన వీరు లండన్‌లో మృతి చెందిరి. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్. వీరు రబ్వాలో ఉన్నా కూడ వీరికి బ్రిటీష్ పౌరసత్వం లభించినది.

డా॥ గారు చాలా ఉత్తమురాలు, ఎల్లప్పుడు ఉత్సాహభరితంగా ఉండేవారు. మా అందరి పట్ల ప్రత్యేక శ్రద్దను చూపేవారు. తమ పిల్లల వలే మమ్ము అమితంగా ప్రేమించేవారు. పేద రోగులు వచ్చినచో వారి వద్ద తీసుకున్న ప్రవేశ రుసుంను కూడ తిరిగి ఇచ్చేవారు. మందులు కూడ వారికి ఉచితంగా ఇచ్చేవారు.

అదే విధముగా సేవ చేయువారిని, విశ్వసనీయతతో పని చేసే వారిని, జమాఅత్‌తో ముడిపడి యుండేవారిని, ఖిలాఫత్‌నకు విధేయులుగా యుండే వైద్యులను ఫజ్లే ఉమర్ ఆసుపత్రికి ప్రసాదించు గాక!. ప్రస్తుతం పని చేసేవారిని కూడ మిక్కిలి పని చేయు అవకాశంను కల్పించును గాక!. (ఆమీన్).

**సయ్యిద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 21 అక్టోబర్ 2016 ( 21 ఇఖా 1395 హి.షు) తేదీన కెనడాలో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

కొన్ని రోజుల క్రితం మృతి చెందిన జమాఅత్ ప్రాచీన సేవకుల గురించి నేడు మీముందు నేను ప్రస్తావించెదను. వీరిలో ఒకరు గౌ॥ బషీర్ అహ్మద్ రఫీఖ్ ఖాన్ గారు కాగా మరొకరు ఫజ్లే ఉమర్ ఆసుపత్రిలో గైనకాలజిస్ట్ విభాగములో సేవలందిస్తున్న డా॥ నుస్రత్ జహాం గారు. ప్రపంచములోకి అడుగిడిన ప్రతి ఒక్కరు ఏదో ఒక రోజు ఇక్కడి నుండి వెళ్లవలసినదే. కాని అల్లాహ్ తాలా యొక్క ధర్మమునకు, అతని ప్రాణకోటికి సేవలందించు భాగ్యమును పొందినవారు అదృష్టవంతులు.

బషీర్ రఫీఖ్ ఖాన్ గారు ఒక ముభల్లిఘ్‌గా సుదీర్ఘ కాలం వరకు జమాఅత్‌కు సేవలందించిరి. అనంతరం వివిధ నిర్వహణ కార్యములలో కూడ వారు నియమితులైరి. ఎంతో చాకచక్యముగా తమ విధులను నిర్వర్తించేవారు. 11 అక్టోబర్ 2016 తేదిన సుమారు 85 సంవత్సరాల వయస్సులో లండన్‌లో మృతి చెందిరి. **ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్**. వారు పంజాబ్ యూనివర్సిటి నుండి బి.ఏ ఉత్తీర్ణులైనారు. తరువాత జామియతుల్ ముబష్షిరీన్ నుండి 1958 సం॥లో షాహిద్ డిగ్రీని కూడ పొందినారు. వీరి కుటుంబము జమాఅత్ దృష్టా చాలా పురాతన కుటుంబము. వారి తల్లి గారి పేరు ఫాతిమా బీ బీ. వీరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరులైన హజ్రత్ మౌల్వీ ముహమ్మద్ ఇల్యాస్ ఖాన్ గారి ప్రథమ కుమార్తె. వారి తండ్రి పేరు దానిష్మంద్ ఖాన్. వీరు సుమారు 1890లో సం॥లో జన్మించి యుండిరి. వారికి సత్య స్వప్నములు వచ్చేవి. బషీర్ ఖాన్ గారు జన్మ:త అహ్మదీయులు. వారి తండ్రిగారు 1921 సం॥లో అహ్మదియ్యత్‌ను స్వీకరించిరి. ఫలితముగా గ్రామస్తులు వారిని బహిష్కరించిరి. వీరి తండ్రి గారిని గూర్చి హజ్రత్ మిర్జా తాహిర్ అహ్మద్ నాలుగవ ఖలీఫా రహ్మహుల్లాహ్ గారు ఒక లేఖను బషీర్ ఖాన్ గారికి ఇట్లు వ్రాసిరి. " మీరు వ్రాసే ప్రతీ లేఖ మీ పూర్వీకులైన మీ తండ్రిగారిని గుర్తుచేస్తూ వారి కొరకు దుఆ చేయునట్లు ప్రేరేపించు విధముగా ఉంటుంది. ఆచరణలో, వాక్కులో ఎలాంటి భేదా భిప్రాయము కనిపించదు. స్వచ్ఛతకు, సత్యతకు వారు నిలువెత్తు నిదర్శనము. ఇవి ఒక అహ్మదీయుని, ఒక విశ్వాసునిలో ఉండవలసిన ప్రత్యేకతలు. వారితో నాకు చాలా సన్నిహిత సంబంధము ఉండేది. ఆ బంధపు విశిష్టత దుఆల రూపంలో వెలువడేది. అల్లాహ్ తాలా వారిని కరిణించు గాక! వారి సంతానమునంతయును వారికి నిజమైన వారసులుగా చేయుగాకా!." వీరి వివాహము 1956 సం॥లో అబ్దుర్రహ్మాన్ ఖాన్ గారి కుమార్తె సల్మా నాహిదా సాహేబాతో జరిగినది. అబ్దుర్రహ్మాన్ గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరుడైన అమీరుల్లాహ్ ఖాన్ గారి కుమారుడు. వారికి ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు. 1945 సం।7లో బషీర్ రఫీక్ ఖాన్ గారు తాలీముల్ ఇస్లాం స్కూల్ ఖాదియాన్‌లో చేరినారు. అప్పుడు వారి వయస్సు 14 సం॥ లు యుండెను. ఆ రోజులలో ఒక ఖుత్బాలో హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అనుహు అహ్మదియ్య నవ యువకులను జమాఅత్ సేవకై తమ జీవితాలను అంకితము చేయవలెనని పిలుపునిచ్చిరి. జుమా నమాజ్ ముగియగానే యువకులలో అధికులు తమ పేర్లను జీవిత అంకితము కొరకు వ్రాసి ఇచ్చిరి. ఆ అదృష్టవంతులైన యువకులలో ఖాన్ గారు కూడ యున్నారు. ఆ కాలంలో నేటి వ్యవస్థ వలే తగిన వ్యవస్థ లేనందున హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు అనుహు స్వయంగా ఖాన్ గారికి మీ జీవిత అంకితమును ఆమోదిస్తున్నామని ఒక లేఖ వ్రాసిరి. 1947 వరకు దేశ విభజన జరుగనంత వరకు వీరు ఖాదియాన్‌లోని తాలిముల్ ఇస్లాం హైస్కూల్‌లోనే విద్యాభ్యాసం చేసిరి. 10 వతరగతి పూర్తి చేసిన పిదప లేక దేశ విభజనకు కొన్ని రోజుల ముందు వీరు తమ స్వగ్రామమునకు వెళ్లిరి. వీరు కాలేజిలో ప్రవేశం పొందే సమయంలో అనుకోకుండా ఒక రోజు ప్రైవేట్ సెక్రటరి నుండి వారికి ఒక లేఖ వచ్చినది. ఆ లేఖ గూర్చి వారు ఇట్లు తెల్పిరి: "ఖాదియాన్‌లో తన జీవితంను అంకితము చేసిన ఒక పఠాన్ విద్యార్థి ఉండేవాడు. అతని పేరు నాకు గుర్తుకు లేదు. అతను ఎవరో కనుక్కోండి, 1945 సంవత్సరములో విద్యనభ్యసించిన వారిలో జీవితమును అంకితము చేసిన విద్యార్థి ఎవరో తెలుసుకోండి" అని హుజూర్ గారు సూచినట్లు గలదు. ఆనాడు దేశ విభజన వలన రికార్డులు భద్రపర్చలేక పోయిరి. అందువలన పేర్లను పరిశీలించి అందరికి లేఖలు వ్రాయగా అనుకోకుండా ఖాన్ గారికి కూడ లేఖ అందినది. అందుకు వెంటనే ఆ విద్యార్థి నేనే అని ఖాన్ గారు సమాధానం ఇవ్వగా, వెంటనే రబ్వాకు వచ్చి తాలిముల్ ఇస్లాం కాలేజి లాహోర్‌లో ప్రవేశం పొంది బి.ఏ పూర్తి చేయగలవని హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు అనుహు వారిని ఆదేశించిరి. ఆ కాలంలో హజ్రత్ మిర్జా నాసిర్ అహ్మద్ గారు ఆ కాలేజికి ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వహిస్తుండిరి. ఖాన్ గారు మరల ఇట్లు తెల్పిరి. మేము 1953

వ సం॥లో పరీక్షలకు సిద్ధము అవుతుండగా అనుకోకుండా అహ్మదియ్య వ్యతిరేకత ఉద్యమము ప్రారంభమైనది. ఆ ఉద్యమపు అల్లరులలోనే మేము పరీక్ష వ్రాసాము. కాని ఆ పరీక్ష ఫలితాలు వెలువడిన తరుణంలో నాకు చాలా గాయాన్ని కల్గించాయి. అందుకు కారణం నేను ఫేయిల్ అయినట్లు ఫలితాలు వెలువడడం. వారు మరల ఇట్లు తెల్పిరి, ఒకవేళ నేను ఫేయిల్ కావలసి ఉన్నచో ఈ ప్రశ్నలే వచ్చునని అల్లాహ్ తాలా నాకు స్వప్నంలో ప్రశ్న పత్రమును ఎందుకు చూపించినాడు. అంతేగాకా హుజూర్ గారు కూడ చాలా నమ్మకంతో నీవు పాస్ అవుతావని ఎందుకు తెల్పినట్లు?. ఈ విషయాల వలన నా విశ్వాసంపై నాకు అనుమానాలు తలెత్తాయి. ఇది మరొక సమస్యగా మారినది. ఫలితాలు పేపరులో ప్రకటించబడినవి. నేను చాలా కలత చెందాను. నా ఈ స్థితిని గమనించి మా తండ్రి గారు విషయము తెలుసుకొనుటకు ప్రయత్నించగా, జరిగిన వృత్తాంత మంతయు వారికి వివరించితిని. అందుకు వారు అల్లరుల కారణంగా సరిగా సిద్ధము కాకపోవచ్చును. ఇందుకు దిగులు చెందవలసిన అవసరం లేదు, మరల పరీక్ష వ్రాయుము అని సలహానిచ్చిరి. కొన్ని రోజుల తరువాత నేను నీ గురించి ఎప్పుడు దుఆ చేసిన బషీర్ అహ్మద్ పాస్ అయినాడని సమాధానం వినిపిస్తున్నదని మా తండ్రి గారు నాకు తెల్పిరి, అందుకు నేను కాలేజి ఫలితాలను చూపినచో వారు శాంతముగా ఉండేవారు. మరల కొన్ని రోజుల తరువాత నేను నీ గురించి ఎప్పుడు దుఆ చేసిన బషీర్ అహ్మద్ పాస్ అయినాడని సమాధానం వినిపిస్తున్నదని అనేవారు. ఒక రోజు అనుకోకుండా చాలా ఉత్తరములు మాకు వచ్చాయి. అందులో యూనివర్సిటి నుండి కూడ ఒక ఉత్తరము వచ్చినది. ఆ ఉత్తరమును తెరువడంతో నేను ఆశ్చర్యమునకు లోనైతిని. ఆ ఉత్తరములో యూనివర్సిటి వారు పొరపాటున నిన్ను ఫేయిల్ చేసారు. కాని మరల పేపర్లను పరిశీలించగా నీవు ఉత్తీర్ణుడివి అయ్యావని నిర్ధారించినదని గలదు. కొన్ని రోజుల తరువాత నేను హుజూర్ గారి సన్నిదిలో హాజరై జరిగిన విషయమునంత వివరించగా నేను నీకు ముందే తెల్పాను కదా! నీ గూర్చి నేను దుఆ చేసినప్పుడు నీవు ఉత్తీర్ణీడవు అవుతావని నాకు తెల్పడం జరిగినది. అందుకే నేను ముందుగా నీకు ఆ విషయమును తెల్పినాను కదా!, ఈ ఫలితములు నిర్ధిష్టమైనవి. అల్లాహ్ తాలా నిర్ణయాన్ని ఎవరు మార్చగలరు. అల్లాహ్ తాలా నిశ్చయించుకున్న పిదపే తెలియపర్చినాడు అని గుర్తు చేస్తూ హుజూర్ గారు మరోక మారు నాకు ఆత్మస్థైర్యమును నింపెను. ఒకవేళ అల్లాహ్ తాలా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) గారికి, వారి తండ్రికి ఉత్తీర్ణుడగును అనే విషయంను తెల్పి ఫలితమును మరో విధముగా ఇచ్చినచో అప్పుడు ఈ విషయము హాస్య ప్రదమగును. చివరికి అల్లాహ్ తాలా తెల్పిన విషయమే నిజమైనది. నేను నిన్ను ప్రచార మైదానమునకు పంపుటకు నిశ్చయించుకున్నాను. కావున జామియాలో ప్రవేశం పొంది, షాహిద్ పట్టాను పొందుమని హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) సూచించిరి. ఖాన్ గారు మరల ఇట్లనిరి: జామియాలో మా తరగతికి గల ప్రత్యేకత ఏమిటనగా, హుజూర్ గారు పదే పదే జామియా సందర్శనకు వచ్చేవారు. మరియు మా తరగతి వారికి అనేక భాషలలో నైపుణ్యం సాధించాలని మమ్ము ప్రోత్సహించే వారు. అంతేగాక ప్రతి విద్యార్థి తన స్వంతముగా గ్రంథాలయమును ఏర్పాటు చేసుకోవాలని, పుస్తకాలు కొనుగోలు చేసే అలవాటును అలవర్చుకోవాలని కూడ హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని (ర) సూచించేవారు. కావున జామియాలో చదువుకునే ప్రతి విద్యార్థి ఈ విషయాలను తూచ తప్పకుండా అనుసరించుటకు ఎల్లప్పుడు ప్రయత్నించాలి. నేడు ప్రపంచములో పదుల సంఖ్యలో జామియాలు తెరువబడినాయి. జీవిత సమర్పికులు కూడ అధిక సంఖ్యలోనే ఉన్నారు. వారు తమ గ్రంథాలయమును తామే స్వయముగా ఏర్పాటు చేసుకోవాలి. లండన్‌లో గత కొన్ని రోజుల క్రితం మురబ్బీలతో సమావేశం జరిగినప్పుడు జమాఅత్ గ్రంథాలయముపైనే ఆధారపడకుండా మురబ్బీలు కూడ స్వంత గ్రంథాలయములను ఏర్పాటు చేసుకోవాలని అక్కడ నేను సూచించాను. వారిట్లనిరి: జామియతుల్ ముబష్షిరీన్ విద్యాలయము నుండి షాహిద్ డిగ్రి పుచ్చుకొని నేను వకాలత్ తబ్షీర్‌లో హాజరైనాను. గౌ॥ మిర్జా ముబారక్ అహ్మద్ గారు ఆ కాలంలో వకీలుత్తబ్షీర్‌గా బాధ్యతలు నెరవేర్చుచుండిరి. వారు నన్ను హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని (ర) వద్దకు తీసుకవెళ్ళగా. వీరిని ఇంగ్లాండ్‌కు పంపించాలని హుజూర్ గారు ఆదేశించిరి. నేను ఇంగ్లాండ్‌కు వెళ్ళునప్పుడు కూడ వకీలుత్తబ్షీర్ గారు నన్ను తన వెంట తీసుకొని హుజూర్ గారి వద్దకు తీసుకవెళ్ళిరి. హుజూర్‌తో భేటి అయిన తరువాత నాకు అన్ని విషయాలను వివరించి, దుఆ చేసి, నన్ను ఆలింగనము చేసుకొని హుజూర్ గారు నన్ను ఇంగ్లాండుకు సాగనంపిరి. 1959 సం॥లో ఇంగ్లాండ్‌లో వారిని మురబ్బీగా నియమించడం జరిగినది. అక్కడికి చేరుకున్న తరువాత మస్జిద్ ఫజల్ లండన్‌లో ఉప ఇమామ్‌గా జమాఅత్ సేవలను ప్రారంభించిరి. వారు మరల ఇట్లు తెల్పిరి: 1959 సం॥లో నేను లండన్‌కు వెళ్ళుచుండగా ఒక రోజు మౌలాన జలాలొద్దిన్ శంష్ గారి మర్యాద పూర్వకంగా కలుసుకొనుటకు వెళ్ళితిని. వారిని కొన్ని విషయాలను సూచించాలని కోరగా, మౌలానా జలాలొద్దిన్ శంష్ గారు కూడ లండన్ చాలా కాలం మస్జిద్ ఫజల్ లండన్‌కు ఇమాంగా సేవలందించిరి. వారు చాలా విషయాలను, జాగ్రతలను గూర్చి నాకు తెల్పుచు, నేను నీకు ఒక విషయమును తెల్పెదను, ఆ విషయము నుండి నేను కూడ చాలా లాభమును పొందినాను. నేను సిరియాలో ముభల్లిఘ్‌గా బాధ్యతలను చేపట్టినప్పుడు ఒక ధనిక కుటుంబముకు చెందిన గౌ॥ మునీరుల్ హజ్ గారు అహ్మదియ్యత్‌ను స్వీకరించిరి. చాలా పురాతన అహ్మదీయులు, చాలా స్వచ్ఛత గల విశ్వాసులు. ఆ తరువాతనే సిరియాలో జమాఅత్ వ్యాపించసాగినది. ఆ విధముగా వారి ధార్మిక సేవ, వారి ఉత్తేజం వేగంగా అభివృద్ధి చెందుతూ వెళ్లినది. మునీరుల్ హజ్ గారు ప్రతి రోజు సాయంకాలం అసర్ నమాజ్ తరువాత మిషన్ హౌజ్ వచ్చేవారు, సిరియాలో ఆ కాలంలో కూడ మిషన్ హౌజ్ ఉండేది. ఆ రోజులలో ఎలాంటి ఆటంకములు ఉండేవి కావు. మరల శంష్ గారిట్లు తెల్పిరి. ఎంతో ఇష్టముతో నా కోసం భోజనం తయారు చేసేవాడు. భోజనం వండడం కొరకు ఎంతో ప్రాదేయపడేవాడు. ఆ తరువాత ఇరువురం కలసి భోజనం చేసేవారము. ఒకరోజు మేము భోజనం చేస్తున్న సమయంలో ఈ రోజు కూరలో ఉప్పు ఎక్కువగా ఉన్నది, ఇక నుండి జాగ్రతగా పాటించుమని చెప్పాను. అందుకు మునీరుల్ హజ్ గారు 10 నిమిషాలు నిశబ్ధముగా ఉండి, ఇలా సమాధానం ఇచ్చెను. "మౌల్వీ సాబ్, మా ఇంట్లో సేవలు చేయడానికి ఎంతో మంది సేవకులు గలరు, చాలా ధనవంతులు. నేను సాయంత్రము ఇంటికి చేరుకోగానే నా బూట్ల దారాలను విప్పువారు కూడ గలరు. నేను నా ఇంట్లో ఏనాడు ఒక కప్పు చాయ్ కూడ నా కోసం చేసుకోలేదు. నేను ఇక్కడికి వచ్చి మీ కోసం వంటలు చేస్తున్నది కేవలం అల్లాహ్ తాలా ప్రీతి కొరకే, లేనిచో నేనెక్కడ? ఈ వంటలు ఎక్కడ? అందుకే నా వంటకాలలో మసాలలు ఎక్కువైనను, తక్కువైనను కొంచం సర్దుకుంటూ నన్ను క్షమించగలరు. వాస్తవానికి వంటలు వండడం నా పని కాదు." ఈ సంఘటణ వినిపించిన తరువాత హజ్రత్ శంష్ సాహెబ్ ఇట్లు తెల్పిరి. ఈ సంఘటణ తరువాత నేను నేర్చుకున్న గుణపాఠం ఏమిటనగా , జమాఅత్ సభ్యులు మనకు అనగా ముభల్లిఘ్‌లకు చేసే సేవలు మన ప్రత్యేకతల వలన కాదు. వారు కేలం అల్లాహ్ తాలా ప్రీతి కొరకు చేయుదురు. జమాఅత్‌పై గల అభిమానంతో చేయుదురు. కావున మనము గుర్తుంచుకోవలసినది ఏమనగా, ఎవరైన మనకు సేవ చేసినచో అది మనపై వారి ఉపకారముగా భావించుము. ఒకవేళ వారి వలన ఏదైన పొరపాటు జరిగినచో వారిని మందలించే హక్కు మనకు లేదు. వారిని మన్నించి వేయాలి. మొత్తానికి చిత్ర విచిత్రమైన స్వభావం, స్వచ్ఛత గలవారిని అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారికి అనుగ్రహించెను. ప్రారంభము నుండి నేటికి ఇదే విధముగా అనుగ్రహిస్తూనే ఉన్నాడు.

మరల వీరు ఇట్లు తెల్పిరి: 1964 సం॥లో గౌ॥ చౌదరి రహ్మతుల్లాహ్ ఖాన్ గారు ఆనాటి మస్జిద్ ఫజల్ లండన్ ఇమామ్ గారు ఆనారోగ్యమునకు గురి కాగా వారు తిరిగి వారి ప్రాంతమునకు వెళ్ళినప్పుడు బషీర్ రఫీక్ గారిని ఇమామ్ మస్జిద్ లండన్‌గా నియమించిరి. 1960 సం॥లో బషీర్ రఫీఖ్ గారు ఒక ఆంగ్ల ద్వీమాస పత్రిక ముస్లిం హెరల్డ్ ను ప్రారంభించినారు. ప్రారంభములో 10 పేజిలతో ప్రచురణ జరిగినది. స్వయంగా సంపాదకులుగా సేవలందిస్తూ ఇతర పనులు కూడ వారే చేసేవారు. 1962 సం॥లో హజ్రత్ సాహిబ్జాదహ్ మిర్జా బషీర్ అహ్మద్ గారి సూచన మేరకు అహ్మదియ్య వార్తలు (అఖ్బారే అహ్మదియ్య ) 15 రోజుల పత్రికగా ముద్రించడం ప్రారంభించిరి. ఈ విషయమును గూర్చి వారు ఇట్లు తెల్పిరి: ఈ పత్రికను స్థాపించిన భాగ్యము నాకు దక్కినది. చాలా కాలం వరకు సంపాదకులుగా సేవ చేయు అవకాశం లభించినది. క్రమం తప్పకుండా శీర్షికలు వ్రాసే అదృష్టము కూడ నాకు లభించినది. వీరు ఉన్నత విద్యావేత్తలు. అంతేగాకా వీరికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జారి చేసిన రివ్యూ ఆఫ్ రిలీజియన్‌కు కూడ సంపాదకులుగా సేవలందించు భాగ్యమును పొందిరి. మూడవ ఖలీఫా గారు తమ ఖిలాఫత్ సమయంలో అనగా 1967 సం॥ నుండి ఐరోపాలో ఎనిమిది పర్యటనలు చేయగా అందులోని ఏడు పర్యటనలలో మౌలానా బషీర్ రఫీఖ్ గారు హుజూర్ గారి బృందములో ఉండిరి. రెండు మార్లు హుజూర్ గారికి ప్రైవేట్ సెక్రటరీగా కూడ నియమితులైరి. 1970లో తిరిగి పాకిస్తాన్ వచ్చిరి. మరియు మూడవ ఖలీఫా గారికి ప్రైవేట్ సేక్రటరీగా సేవలందించిరి. 1971లో వారు మరల తిరిగి లండన్‌కు వచ్చి ఇమామ్‌గా మరియు తమ ఇతర బాధ్యతలను వారు స్వీకరించిరి. ఆ తరువాత కాలంలో అనగా 1976 సం॥లో మరల హుజూర్ గారికి ప్రైవేట్ సెక్రటరీగా నియమితులై అమెరికా, కెనడా పర్యటనలకు వెళ్ళే అవకాశంను పొందిరి. 1978 సం॥ మే నెలలో అంతర్జాతీయ్య కస్రే సలీబ్ కాన్ఫరెన్స్ లండన్‌లో జరిగినప్పుడు అందులో పాల్గొనుటకు హుజూర్ గారు లండన్‌కు వచ్చిరి. ఆ ఏర్పాట్లను పూర్తి

చేయుటకు ఇంగ్లాండ్ జమాఅత్ సభ్యులు, ఇంగ్లాండ్ కార్యవర్గ సంఘము. కాన్ఫరెన్స్ కమిటి వారు రాత్రింబవళ్ళు శ్రమించి, టీం వర్క్‌కు ఉదాహరణగా నిలిచిరి. ఈ కార్యమంతయు వారి ఆధ్వర్యములోనే కొనసాగినది. 1964సం॥ నుండి 70 వరకు, మరల 71 నుండి 79 వరకు ఇమామ్ మస్జిద్ లండన్‌గా బాధ్యతలు నిర్వహించిరి. ముస్లిం హెరాల్డ్ వ్యవస్థాపకులు, సంపాదకులుగా 71నుండి 79 వరకు, మూడవ ఖలీఫా గారి ప్రైవేట్ సెక్రటరీగా 70 నుండి 71 వరకు, అనంతరం నవంబర్ 85 నుండి వకీలుద్దీవాన్ తహరీకే జదీద్‌గా నియమితులై 87 వరకు బాధ్యతలను నిర్వహించిరి. వకీలుత్తస్నీఫ్ రబ్వాగా 82 నుండి 85 వరకు, ఎడిషనల్ వకీలుత్తబ్షీర్ రబ్వాగా 83 నుండి 84 వరకు, ఎడిషనల్ వకీలుత్తస్నీఫ్ లండన్‌గా 1987 నుండి 1997, రివ్యూ ఆఫ్ రిలిజియన్స్ సంపాదకులుగా 1983 నుండి 85వరకు, రివ్యూ ఆఫ్ రిలిజియన్స్ యొక్క చైర్మన్ బోర్డ్ ఆఫ్ సంపాదకులుగా 1988 నుండి 95 వరకు, సదర్ అన్జుమన్ అహ్మదియ్యా పాకిస్తాన్‌లో సభ్యునిగా 1971 నుండి 1985 వరకు, ఇఫ్తా కమిటి సభ్యులుగా 1971 నుండి 1973 వరకు, ఖజా బోర్డు సభ్యునిగా 1984 నుండి 1987 వరకు. ఇదే విధముగా ప్రాపంచిక పదువులపై కూడ వారికి సేవలందించు భాగ్యము లభించింది. రోటరీ క్లబ్‌నకు సభ్యులుగా, ఉపాధ్యక్షులుగా సేవలందించిన తరువాత రోటరీ క్లబ్‌నకు అధ్యక్షులుగా కూడ నియమితులైరి. 1968లో లైబేరియా దేశాధ్యాక్షులు గౌ॥ టిబ్ మ్యాన్ ఆహ్వానము మేరకు వారిని ప్రత్యేక అతిథిగా ఆహ్వానించగా లైబేరియా గౌరవచీఫ్‌గా నియమించబడిరి.

వారి కుమారుడు ఇట్లు వ్రాసిరి: క్రమం తప్పకుండా తహజ్జుద్ నమాజ్ సల్పేవారు. అనుక్షణం దుఆ చేసేవారు. ఎవరిని మరచి పోకుండా పేర్లను వ్రాసుకొని దుఆ చేసేవారు. అధికముగా దురూద్ పంపేవారు, చందా ప్రాముఖ్యతను మాపై బహిర్గతపర్చినాడు. వారి సోదరుడు కర్నల్ నజీర్ గారు వారి ఒక సంఘటనను ఇట్లు వ్రాసిరి. ఆ వాక్యను నేను సంక్షిప్తముగా తెల్పినాను. ఆ వాక్య ఏమిటనగా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సానీ రజియల్లాహ్ వారిని తిరిగి రబ్వాకు రమ్మని పంపిన లేఖ చేరకముందే వారు లా కాలేజిలో ప్రవేశం పొందిరి. మీ కుమారుడిని పంపగలరని రెండవ ఖలీఫా గారు వారి తండ్రికి వ్రాసిన లేఖకు సమాధానంగా వారు నేను అడ్వకేట్‌ను అయినచో జమాఅత్‌కు ఇంకా ఎక్కువగా సేవలందించ గలను అని పంపగా, హుజూర్ గారు మాకు ప్రాపంచీక అడ్వకేట్ల అవసరం లేదు, మాకు ధార్మిక అడ్వకేట్లు కావలి, అయిన ఏ గౌరవమును, ఏ స్థాయిని, ఏ కీర్తిని, ఏ ప్రతిష్టను, ఏ ధనమును వారు ప్రాపంచిక చూడదల్చుకున్నారో వాటినన్నింటి అల్లాహ్ తాలా వారికి ఈ ధార్మిక కార్యము ద్వారా వారికి అనుగ్రహించునని మరల హుజూర్ గారు వారి తండ్రి గారికి లేఖ వ్రాసిరి. ఆ లేఖను వారికి వారు తండ్రి గారు చూపగానే ఆ లేఖను చూడకుండానే తన సామాగ్రిని తీసుకోని రబ్వాకు బయలుదేరెను. వారి జీవితంను మనము ఒక్కసారి పరిశీలించినచో తెలుసు విషయమేమనగా, అల్లాహ్ తాలా వారిని గూర్చిన పదాలను అక్షర అక్షరము పూర్తి చేసెను. ప్రాపంచిక అడ్వకేట్ కావాలని భావించెను. కాని ధార్మిక సేవలను పొందు భాగ్యముతో పాటు ప్రాపంచిక గౌరవములను కూడ పొందిరి. వారి సోదరుడు మరల ఇట్లు వ్రాసెను. రెండవ ఖలీఫా గారు వ్రాసిన ప్రతి అక్షరం జీవిత అంకితము వలన వారికి ప్రతి ఒక్కటి లభించినది. గౌరవం దొరకింది, పేరు ప్రతిష్టలు లభించాయి. ఇలా అన్ని లభించాయి. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన చాలా ఉన్నతమైన జీవితమును వారు గడిపిరి. ఖిలాఫత్ పట్ల కూడ వారికి అభిమానం, గౌరవం ఉండేది. చాలా కాలం నుండి వారికి గుండే జబ్బు గలదు. వారి హృదయానికి ఒకసారి ఆపరేషన్ కూడ చేసారు. ఒకసారి ప్రాణపాయ స్థితి కూడ ఏర్పడింది. అయిన కూడ అల్లాహ్ తాలా వారికి ఒక నూతన జీవితమును ప్రసాదించెను. ఆ జబ్బు కారణంగా వారు బలహీనులైనారు. అయిన కూడ వారు క్రమం తప్పకుండా నాకు లేఖలు వ్రాసేవారు. ఆ లేఖలలో వారు వినయ, విధేయతలను ప్రదర్శించేవారు. అంతేగాకా నేను పాల్గొను ప్రతి కార్యక్రమములో వారు పాల్గొనుటకు ప్రయత్నించేవారు. బలహీనత ఉన్న కూడ వారు ఏదో ఒక ఆధారంతో జుమా నమాజ్‌కు వచ్చేవారు. అప్పుడప్పుడు కాలి నడకన వచ్చేవారు. అల్లాహ్ తాలా వారిని క్షమించి, కరుణించుగాక!, వారి స్థాయిని పెంచును గాక!, వారి సంతానము కూడ వినయ, విధేయతలతో సంబంధమును కల్గి యుండి వారి అడుగు జాడలో నడిచే అనుగ్రహమిచ్చుగాక!(ఆమీన్).

నేను ప్రస్తావించదల్చిన మరొకరు గౌ॥ డా॥ నుస్రత్ జహాం మాలిక్ గారు. వీరు హజ్రత్ మౌలానా అబ్దుల్ మాలిక్ ఖాన్ గారి కుమార్తె, అక్టోబర్ 11, 2016 తేదిన వీరు లండన్‌లో మృతి చెందిరి. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్. వీరు రబ్వాలో ఉన్నా కూడ వీరికి బ్రిటీష్ పౌరసత్వం కూడ లభించినది. ప్రతి సంవత్సరము వీరు లండన్‌కు వచ్చేవారు. కొంత సమయం తన వృత్తిలో మిక్కిలి నైపుణ్యం సాధించుటకు అనేక హాస్పటల్స్‌లో సేలందించేవారు. కొంత కాలం నుండి అనారోగ్యముగా నుండిరి. కొంత కాలం నుండి వైద్యం కూడ చేయించు కొనుచుండిరి. అందువలనే వీరు లండన్‌లో నివాసముంటున్నారు. యు.కె వార్షిక సభ తరువాత ఒక్కసారి చాతికి వ్యాధి సోకినది. ఆ వ్యాధి హెచ్చుతూ పోవడం వలన వారి ఊపిరితిత్తులు పని చేయడం మానివేసినవి. అయిన కూడ అల్లాహ్ తాలా వారికి కొంత మేరకు స్వస్థత చేకూర్చెను. డాక్టర్స్ కూడ కొంత మేరకు ఉపశమనం పొందిరి. కాని మరల వ్యాది సోకినచో ప్రాణాలను కాపాడటం కష్టమని భయము నొందుచుండిరి. చివరికి అల్లాహ్ తాలా ధర్మము ప్రకారం మరల ఒక్కసారిగా వ్యాదిసోకగా, వ్యాది సోకిన కొన్ని గంటలలోనే వారు మృతి చెందిరి.

వీరు అక్టోబర్ 15, 1951 సం॥లో కరాచీలో జన్మించారు. డా॥ నుస్రత్ జహాం గారి తండ్రి గౌ॥ మౌలానా అబ్దుల్ మాలిక్ ఖాన్ గారు కూడ జమాఅత్‌కు చాలా వరకు సేవలందించినారు. హజ్రత్ ఖాన్ గారు జుల్ఫిఖార్ అలి ఖాన్ గారి కుమారులు. వారి స్వస్థలం యూపిలో గల నజీబాబాద్ జిల్లాలో గలదు. వారి తండ్రి అనగా డా॥ నుస్రత్ జహాం గారి తాత గారు 1900 సం॥లో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్ ఉత్తరము ద్వారా చేసిరి. అనంతరం 1903లో హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సన్నిదికి చేరుకొని మర్యాద పూర్వకంగా కలుసుకొనిరి. హజ్రత్ ఖాన్ జుల్ఫిఖార్ అలీ ఖాన్ గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కోరిక మేరకు తన కుమారుడు మౌలానా అబ్దుల్ మాలిక్ ఖాన్ గారిని బాల్యములోనే జమాఅత్ సేవలకు అంకితము చేసిరి. వాస్తవానికి వారు అంకితము చేసిన తరువాత 1911 సం॥లో జన్మించిరి. మౌలానా గారు మదర్సా అహ్మదియ్యలో ప్రవేశం పొందిన తరువాత పంజాబ్ యునివర్సిటి నుండి మౌల్వీ ఫాజిల్ పూర్తి చేసెను. ఆ తరువాత వారికి చాలా మంచి ఉద్యోగం లభించినది. కాని వారి తండ్రి గారు వారికి "నేను ప్రపంచమును సాధించుటకు నిన్ను చదువించ లేదు, ఎవరో ఒకరు ధార్మిక సంపధను కూడ సంపాదించవలెను" అని లేఖ వ్రాయగా, ఆ లేఖ లభించడంతోనే వారు వెంటనే ఉద్యోగమును వీడి ఖాదియాన్ చేరుకొని ముభల్లిఘ్ తరగతులలో చేరెను. ఈ వినయ, విధేయతలు, స్వచ్ఛతలే డా॥ నుస్రత్ జహాం గారిలో మనకు కనిపించును. డా॥ నుస్రత్ జహాం గారు పాకిస్తాన్ నుండి మొదట ఎమ్.బి.బి.ఎస్ చేసిన తరువాత యు.కె నుండి స్పెషలైజేషన్ చేసినారు. ఏ హాస్పటల్‌లో పని చేసిన కూడ వారు రోజుకు లక్షలాది రూపాయలు సంపాదించేవారు. కాని ధార్మక సేవ కొరకు, మానవత్వ సేవ కొరకు చిన్న నగరమైన రబ్వాలో వచ్చి స్థిరపడిరి. ఆనాడు ఆసుపత్రికి గల అవసరాలన్నింటిని వారే పూర్తి చేసారు. అనంతరం జీవితమంతా నిస్వార్ధముగా సేవ చేసి చాలా అత్యున్నత ప్రామాణికమును ఏర్పాటు చేసిన వారిగా వీరు స్థానమును సాదించారు. వారిని గూర్చి అనేకులు వారి మనోభావాలను వ్యక్తపర్చుచు నాకు లేఖలు వ్రాస్తున్నారు. వాటినన్నింటిని వినిపించడం చాలా కష్టముతో కూడిన పని. కొన్నింటిని నేను మీ ముందు ప్రస్తావించెదను. వారి కూతురు ఆయిషా నుజ్హత్ గారు వారి భర్తతో ప్రస్తుతం యు.కె లోనే ఉంటున్నారు. వారిట్లు తెల్పిరి: నేను ముందే తెల్పినట్లు డా॥ గారు పాకిస్తాన్‌లోని ఫాతిమా జినహ్ మెడికల్ కాలేజిలో ఎం.బి.బి.ఎస్ పూర్తి చేసిరి. ఆ తరువాత యు.కే లో గైనకాలజిస్టు విభాగంలో స్పెషలైజ్ చేసిరి. 1985 సం॥లో ఫజ్లే ఉమర్ ఆసుపత్రిలో తమ సేవలను ప్రారంభించినారు. ఏప్రిల్ 20, 1985 నుండి నేటి వరకు వీరు సేవలందించు చుండిరి. తమ చికిత్స కోసం సెలవు తీసుకోని 5 ఏప్రిల్‌న ఇక్కడికి వచ్చిరి. లండన్‌లో చికిత్స కొనసాగుచుండెను. అల్లాహ్ తాలా కృపానుసారం చికిత్స విజయవంతమైనది. కాని మరల చాతికి ఇన్ఫెక్షన్ సోకినది. సభ తరువాత స్వస్థత చెందుతారని ఊహించాము. కాని మరల ఒక్కసారిగా వ్యాధి సోకడం వలన వారు మృతి చెందిరి.

వారు అల్లుడు మఖ్బూల్ ముబష్షిర్ గారిట్లనిరి. వారికి అల్లాహ్‌పై పూర్తి విశ్వాసం ఉండేది. ప్రార్ధనను చాలా ఇష్టపడేవారు. ఖుర్‌ఆన్‌ను అమితంగా ప్రేమించేవారు. ఖిలాఫత్ పట్ల వీరికి చాలా దృఢమైన బంధము గలదు. సంపూర్ణ నమ్మకంతో ఖిలాఫత్ పట్ల విధేయతను ప్రదర్శించేవారు. ప్రజా సేవకు, ఆనారోగ్యుని స్వస్థత కొరకు, ఆరోగ్యమునకు ప్రాధాన్యత నిచ్చేవారు. ముభష్షిర్ గారు తెల్పుచున్న విషయాలకు నేనే ప్రత్యక్ష సాక్షిని. ఇందులో ఎలాంటి చమత్కారం లేదు. వాస్తవానికి వారిలో ఈ సుగుణాలన్ని గలవు. శస్త్ర చికిత్సకు ముందుకు తప్పకుండా దుఆ చేసేవారు. ప్రతిరోజు దానమిచ్చేవారు. రబ్వాలో గల సత్పురుషులతో తమ రోగుల స్వస్థత కొరకు దుఆ చేయగలరని కోరేవారు. పేద ప్రజల స్వస్థత కొరకు తమ సొంత ధనమును లేదా తమ సమీప బందువుల ధనమును వెచ్చించేవారు. జమాఅత్ ధన విషయంలో ఆచితూచి అడుగులు వేసేవారు. తక్కువలో తక్కువగా ఖర్చు చేయించుటకు ప్రయత్నించేవారు. జమాఅత్ ధనములో నుండి ఒక్క రూపాయి కూడ వృధా చేయకూడదని అనుక్షణం ప్రయత్నించేవారు. మరల వారు

ఇట్లు తెల్పిరి: నేను లాహోర్‌లో గల ఒక హస్పెటల్‌లో పని చేస్తుండగా మీరు కొనుగోలు చేసిన ఆ వస్తువును ఏ కంపెని తయారు చేసినది. ఎక్కడి నుండి ఎంత ధరకు కొనుగోలు చేసారని, అంతేగాకా ఫలాన మందులు మీరు ఏ కంపెనికి చెందినవి, ఎంత ధరకు కొనుగోలు చేస్తున్నారని అడిగి తెలుసుకునే వారు. ఒకవేళ సరైన ధరలకు లభ్యమవుచున్నచో వాటిని ఫజ్లే ఉమర్ హస్పెటల్ కోసం తక్కువ ధరకు కొనుగోలు చేసేవారు. వారి తల్లి దండ్రుల పట్ల కూడ చాలా ప్రేమాభిమాలను కల్గి యుండేవారు. వారికి చాలా కాలం వరకు సేవలు చేసినారు. వారు అనారోగ్యముతో ఉన్న కూడ వారి తల్లికి సేవ చేసేవారు. తమ విద్యుక్త ధర్మానికి న్యాయము చేస్తూ, తమ తల్లికి కూడ సేవలు అందించేవారు. తన అనారోగ్య సమయంలో కూడ చాలా నిబ్బరముగా జీవనము కొనసాగించిరి. చివరి జబ్బు సమయంలో వారు సుమారు రెండు నెలల వరకు హాస్పెటల్‌లోనే ఉండిరి. ఎప్పుడు పవిత్ర ఖుర్‌ఆన్ పారాయణమును వినిపించుమని కోరేవారు. ఇంట్లో కూడ పిల్లలకు నమాజ్ సల్పమని, పారాయణం చేయమని ప్రోత్సహించే వారు. పిల్లలను పారయణం చేస్తున్న సమయంలో గాని, మరేదైన సత్కార్యము చేస్తున్నప్పుడు చూసిన గాని చాలా సంతోషించి బహుమానాలు ఇచ్చేవారు, వారి కోసం దుఆలు చేసేవారు. ముభష్షిర్ గారు మరల ఇట్లు తెల్పిరి: నా కూతురు 12 సంవత్సరముల వయస్సుకు చేరుకోగానే తల కప్పుకోవడం, పరాదాను పాటించడం వంటి విషయాలను గూర్చి బోధించిరి. హజ్రత్ అమ్మాజాన్‌ను ఆధారం చేసుకొని చిన్న చిన్న వాక్యలే అయిన హితోపదేశం గల వాటిని ఉదా॥లతో వినిపించేవారు. వారు స్వయంగా కూడ పరాదాను పాటించేవారు. కావున తల్లి దండ్రులు వారి పిల్లలకు ఈ విధముగా హితోపదేశం చేసినచో వారి పిల్లలలో గల పరాదాను గూర్చిన బిడియం తొలిగిపోయి, వారిలో ధైర్యము చేకూరును.

ఫజ్లే ఉమర్ ఆసుపత్రిలో డా॥ నుస్రత్ మజూక గారు గలరు, వారు ఇట్లు తెల్పిరి, డా॥ నుస్రత్ జహాc గారితో నాకు గత 18 సం॥ నుండి పరిచయం గలదు. నేను హౌజ్ జాబ్ చేస్తూనే గైనకాలజిస్టు విభాగంలో చేరి ఈ హాస్పెటల్‌లో ఒక భాగమునైనాను. నాకు ప్రొఫెషనల్ ట్రైనింగ్ డాక్టర్ గారే ఇచ్చినారు. వారొక ప్రతిభ గల ఉపాధ్యాయురాలు. జీవితములోని అన్ని విభాగాలలో వారు మాకు మార్గదర్శనము చేసేవారు. పటిష్టముగా, పరిపూర్ణతగా ఉండేవారు. అల్లాహ్ తాలా వారికి అసాధారణ ప్రతిభను ప్రసాదించెను. వారొక విధేయురాలు, సానుభూతి గల సోదరిగా, ఒక తల్లిగా, స్నేహితురాలిగా, ఇలా వారి జీవితమంతయు త్యాగముతోనే ముడివేసి గడిపిరి. జమాఅత్ సేవల కొరకు వారు తమ వ్యక్తిగత జీవితమును ఏనాడో వీడిరి. వారి ఆలోచనలు సాధారణ మానవుల కన్న భిన్నమైనవి. డాక్టర్ గారు ఇట్లు తెల్పేవారు, నాకు ఇద్దరు కుమార్తెలు గలరు. ఒకరు నేను జన్మనించిన కూతురు. మరొకరు నా వృత్తి ధర్మము. ఎల్లప్పుడు గైనకాజిస్ట్ విభాగపు అభివృద్ధి కొరకు పాటు పడేవారు. రోగులకు ఏ వేళలోనైన సేవ చేయుటకు సిద్ధముగా ఉండేవారు. ప్రత్యేకించి జమాఅత్‌కు సేవలందించే వారి పట్ల, అందులోను పేదవారి పట్ల చాలా ప్రత్యేక శ్రద్ధను చూపేవారు. ఒకవేళ ఎవరి శ్రీమతైన అనారోగ్యమునకు గురైనచో పదే పదే ఫోన్ చేస్తూ వారి ఆరోగ్య స్థితిని గూర్చిని తెలుసుకునే వారు. తమ సహచరుల పట్ల చాలా ప్రేమను చూపేవారు. ఒకవేళ ఎవరైన ఎక్కువ సమయం డ్యూటి చేస్తున్నచో వారి కోసం వారి ఇంటి నుండే భోజనం పంపించే వారు. ఏదైన ఆపద ఎదురైనచో వారికి ఆర్థిక సహాయం అందించే వారు. అధికులు వారికి ఖిలాఫత్ పట్ల చాలా విధేయత, గౌరవం ఉన్నదనే వ్రాసిరి. మరల వారు ఇట్లు తెల్పిరి: గత సంవత్సరము నుండి వారు ప్రతి ప్రత్యేక కార్యములో వారు నన్ను కూడ భాగస్వాములను చేసేవారు. అన్ని రకాల గైనకాలేజి చికిత్సలను నాకు నేర్పేవారు. నా వద్ద సమయం చాలా తక్కువగా ఉన్నదని పదే పదే వారు తెల్పేవారు, కాని ఆసమయంలో వారి మాటలపై శ్రద్ధ చూపలేదు. ఎందుకనగా వారు చాలా చురుకుతనం గలవారు. కాని వారి మరణం తరువాత వారి మాటలకు అర్థం తెలిసినది. వారి అనారోగ్యము వలన వారికి తెలిసి ఉండ వచ్చును. వారు మరల ఇట్లనిరి, వారు మమ్ములను వీడి వెళ్ళిరి, రబ్వాలో జీవించే వారిపై వారి ఉపకారములు చాలా గలవు. నేడు ప్రతి ఒక్కరు వారి మరణం వలన కన్నీరు కార్చుతున్నారు. హృదయాలు భారంగా గలవు. వారి సుగుణాలను వర్ణించిన ఉత్తరాలు నాకు చాలా వచ్చినవి. వాటిలో వ్రాసిన సుగుణాలన్ని వాస్తవంగా వారిలో గలవు.

డాక్టర్ అమ్తుల్ హయ్యి గారు ఘానాలో గల మన హాస్పెటల్ సేవలందించే గైనకాలజిస్ట్ ఇట్లు తెల్పిరి: నా ప్రారంభ శిక్షణ కూడ డాక్టర్ గారి హస్తముల ద్వారా కొనసాగినది. నేను ఘానాకు వెళ్ళిన తరువాత వాట్సఅప్ మరియు ఈ మేయిల్ ద్వారా మా సంప్రదింపులు కొనసాగేవి. గైనకాలజీలో ఏదైన సందేహమును అడిగినచో చాలా ప్రేమగా వారు సమాధానము ఇచ్చేవారు. మార్గదర్శనం చేసేవారు. కష్టము ఎదురైనప్పుడు ఖలీఫాకు దుఆ కొరకు లేఖ వ్రాయమని సూచించేవారు. నేను వారి వద్ద శిక్షణ పొందుచున్న సమయంలో చిన్న చిన్న విషయాలపై చాలా శ్రద్ద చూపడంను నేను గమనించాను. అనవసరముగా లైట్ గాని, విద్యుత్ పరికరం గాని తెరచి ఉంచినచో జమాఅత్ ధనమును ఎందుకు వృధా చేస్తున్నారని వారు వెంటనే వాటిని కట్టి పెట్టేవారు. వివాహితులను వివాహ బంధమును కాపాడుకోవాలని సూచించేవారు. రక్త సంబంధము గల వారు ఎన్నడు విడిపోలేరని తెల్పేవారు. కాని భార్య భర్తల బంధము ప్రేమాభిమానలపై ఆధారపడి ఉంటుంది. కావున ఆ ప్రేమాభిమానాలు లేనిచో ఆ బంధము నిలువలేదని హితోపదేశం చేసేవారు. డాక్టర్ గారు చెప్పిన విషయం అక్షర సత్యం. ఈ చిట్కాను అందరు పాటించాలి. మరల హయ్యి గారు ఇట్లు తెల్పిరి: వారు కొన్ని రోజుల క్రితం అనారోగ్య కారణంగా లండన్‌లో చికిత్స నిమిత్తం వచ్చినప్పుడు రబ్వాలో నూతనంగా గైనకాలజి థియేటర్ ఏర్పాటు చేసినారు, దానిని తిలకించు భాగ్యము నాకు ఉన్నదో? లేదో? తెలియదని ఫోన్‌లో వాపోయారు. నా వద్ద కూడ వారు తన కోరికను వెల్లడించిరి. లేదా నేను స్వస్థత చెందుటకు సమయం పట్టవచ్చును కావున నాజిర్ ఆలా గారితో ప్రారంభోత్సవం జరిపించగలరని తెల్పిరి. ఆ సందేశంను నేను వారికి చేరవేసాను. ఎందుకనగా వ్యక్తుల వలన జమాఅత్ కార్యములు నిలువకూడదు అనే సిద్దాంతము డాక్టర్ గారిది.

రబ్వాలో గల తాహిర్ హార్ట్ ఇన్‌స్టిట్యూట్‌లో సేవలందించు డా॥ నూరి గారు ఇట్లు తెల్పిరి: గత 9 సం॥ల నుండి డా॥ నుస్రత్ జహాc గారితో కలసి ఫజ్లే ఉమర్ అసుపత్రిలోని జుబైదా వానీ వింగ్, తాహిర్ హార్ట్ ఇన్‌స్టిట్యూట్‌లో పని చేయు భాగ్యము లభించినది. వారిలో గల సుగుణాలు నేడు చాలా తక్కువ వైద్యులలో కనిపించును. సత్కార్యులు, దుఆ చేయువారు, ఉత్తమ పరివర్తన గలవారు, అల్లాహ్ తాలా భీతి గలవారు, తమ రోగుల కొరకు దుఆ చేయువారు, పరదాను పకడ్బందీగా పాటించేవారు, పవిత్ర ఖుర్‌ఆన్ యొక్క విశాల జ్ఞానం గలవారు, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆదర్శమును పాటించే మహిళ మూర్తులు, వారు యు.కే లో విద్యనభ్యసించిరి. తమ వృత్తిలో నైపుణ్యం సాధించుటకు అనేక హాస్పెటల్స్‌ను సందర్శించేవారు, అయిన కూడ వారు ఎల్లప్పుడు పరదాను పాటించేవారు. పూర్తిగా బుర్ఖాను ధరించే వారు. ఏనాడు కూడ ఇబ్బందిగా భావించలేదు. పరదాలో ఉంటూనే చాలా పనులు చేసేవారు. కావున పరదాలో మేము సరిగా పనులు చేయలేక పోవుచున్నామని అసహనానికి గురి అయ్యే యువతులకు వీరు ఒక ఆదర్శం. వారి వృత్తిలో నేర్పు గలవారు. నూతన టెక్నాలజీలో అనుభవం గలవారు, తమ విజ్ఞానాన్ని నూతన ఆశయాల కొరకు వృద్ధి చేసుకొని పని చేసేవారు, తాను సేవ చేయుచున్న సందర్భములో సమయమును లెక్కచేసే వారు కాదు, అనుమతించిన సౌకర్యాలతో ఏనాడు అక్రమంగా లబ్ది పొందాలని ఆలోచించలేదు, విషమముగా యున్న రోగుల కొరకు తమ సెలువులను కూడ త్యాగము చేసి 12 గంటల పాటు పని చేసేవారు, ఒకసారి ఒక ప్రసవ విషయంలో

**దైవ శిక్ష నుండి మోక్షము పొందు, క్షమాపణ, మంచి ముగింపు, దైవ వాగ్దానము పూర్తి అగుటకు, ప్రళయ దినమున అవమానము నుండి తప్పించుకొనుటకు దుఆ**

హజ్రత్ ఆయిషా రజియల్లాహు తఆలా అన్‌హా ఇట్లనిరి. ఈ దుఆలు అవతరించినప్పుడు నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం రోధించుచు నమాజ్ ప్రారంభించిరి. వారికి నమాజ్ సమాచారము అందించుటకు హజ్రత్ బిలాల్ (రజి.) వచ్చినప్పుడు రోధనకు కారణము అడిగిరి. అప్పుడు వారిట్లు తెలిపిరి. రాత్రి ఈ సూక్తులు నాపై అవతరించినవి. ఈ సూక్తులను చదివి వీటి గూర్చి ఆలోచించనివాడు ఎంతో దౌర్భాగ్యుడు. రోజు రాత్రి ఆ!హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ సూక్తులను పఠించేవారని కథనముల ద్వారా తెలియుచున్నది. ఆలె ఇమ్రాన్ అధ్యాయములోని చివరి సూక్తులను రాత్రి చదివిన వ్యక్తికి రాత్రంతా నమాజ్ చదివినట్లు పుణ్యము లభించును. (తఫ్సీరె ఖుర్తబీ సంపుటి 4 పుట 310)

رَبَّنَا مَا خَلَقْتَ هٰذَا بَاطِلًا سُبْحَانَكَ فَقِنَا عَذَابَ النَّارِ

(ఆలె ఇమ్రాన్:192) అనగా ఓ మా పోషకుడా! నీవు దీనిని (విశ్వాసమును) ఉద్దేశ రహితముగా పుట్టించలేదు. పవిత్రుడవు నీవు. కనుక నరకాగ్ని శిక్ష నుండి మమ్మ రక్షింపుము. (అని ప్రర్థింతురు.)

**దుఆలు కోరుచు: సేఠ్ ముహమ్మద్ బషీరుద్దీన్ జమాఅత్ మాజీ రాష్ట్రాధ్యక్షులు ఆం.ప్ర. మరియు కుటుంబీకులు: హైద్రాబదాద్**

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None

**మస్రూర్ హోటల్**
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ
**అన్ని కంపెనీల సెల్ రిచార్జ్‌లు చేయబడును.**

రాత్రియంతయు మేల్కొని తన బాధ్యతను నెరవేర్చినట్లు నాకు జ్ఞాపకం గలదు. వారు సాధ్యమయ్యే విషయాలను గూర్చి సలహాలు ఇచ్చేవారు, అందుకే రోగులకు వారిపై నమ్మకం ఏర్పడినది. నిబంధనలను తప్పకుండా పాటించేవారు. తన బాధ్యతలను స్వచ్ఛంధముగా నెర వేర్చేవారు. వారి కాలంలో కొందరు వారిని గూర్చి నాతో కూడ చాలా కఠినత్వం గల వారని తెల్పేవారు, చర్చించుకునే వారు. ఒకవేళ కఠినత్వంను చూపినచో అందుకు గల కారణం నిబంధనలు. కాని వారి హృదయం చాలా సున్నితం. ధాన ధర్మాలు, త్యాగాలు చేయు లక్షణం వారిలో ప్రత్యేకంగా కనిపించును. నూరి డాక్టర్ గారు మరల ఇట్లు తెల్పిరి: తాహిర్ ఇన్స్టూటూట్‌లో చేరిన ఒక వృద్ధురాలు తన వాక్యను ఇలా వినిపించిరి, ఒకరోజు డాక్టర్ గారు తన విధులను ముగించుకొని తన వాహనంలో ఇంటికి వెళ్ళుచుండిరి. హాస్పెటల్ సమీపంలో అక్సా దారిలో నన్ను చూసి వాహనంను నిల్పిరి. నా మెడపై చేయి వేసి నా ఆనారోగ్యమును గూర్చి తెలుసుకొని అందుకు తగిన మందులను వ్రాసి ఇచ్చి ఇంటికి బయలు దేరిరి. వారి సంభాషణ సామర్థ్యం కూడ చాలా గొప్పది. వారి తండ్రి గారు మౌలానా అబ్దుల్ మాలిక్ ఖాన్ గారు కూడ చాలా మంచి వక్తలు. లాహెూర్ మహిళ అధ్యక్షురాలైన ఫౌజియా శమీం గారు నూరి గారితో ఇట్లు తెల్పిరి. ఒక సారి మహిళ వేడుకలో ఉపన్యసించుటకు డాక్టర్ గారిని ఆహ్వానించగా, వారి వ్యక్తిత్వం, ఉపన్యాసం రెండు ఒకే విధమైన ప్రభావాన్ని అందరిపై చూపించి నాయి. వారి ఉపన్యాసంలో అహ్మదియ్యత్, ఖిలాఫత్, అల్లాహ్ తాలాతో అనుబంధమునకు చెందిన విషయాలే గలవు. వారి ఉపన్యాసంలో వారి తండ్రి గారైన మౌలాన అబ్దుల్ మాలిక్ గారి ధోరణి కనిపించేది. ఖిలాఫత్ పట్ల చాలా అభిమానం, స్వచ్ఛత వారిలో కనిపించేది. సమావేశాలలో, వేడుకలలో చివరికి వార్డులను సందర్శించే సమయంలో కూడ ఖలీఫా గారి ఆదేశాల గూర్చియే చర్చించే వారు. ఖిలాఫత్ పట్ల గల అభిమానాన్ని కేవలం మాటలలోనే గాకుండా ఆచరణాత్మకంగా కూడ చూపించే వారు. నిజం చెప్పదల్చినచో వారొక ఆదర్శ మూర్తి.

డాక్టర్ ముహమ్మద్ అహ్మద్ అష్రఫ్ గారు ఇట్లు వ్రాసిరి: అల్లాహ్ తాలా వారికి చాలా ముందుచూపును, దివ్యదృష్టిని ప్రసాదించెను. కొన్ని సందర్భాలలో రోగి చికిత్సను వెంటనే ప్రారంభించకుండా ఎదురుచూసేవారు, ఫలితముగా వ్యాది లక్షణాలు పూర్తిగా బయటపడేవి. ఇలా అనేకులకు ప్రయోజనం చేకూర్చినది. వారు చాలా ఉత్తమముగా నిర్వాహణ బాధ్యతలను నెరవేర్చేవారు. తన వృత్తిలో పూర్తి అనుభవం కల్గియుండిరి. నిబంధలను పాటించేవారు. తన అభిప్రాయాన్ని ధైర్యముగా వ్యక్త పర్చేవారు. విషయాలను నిశితంగా పరిశీలించడం, వాటిపై అభిప్రాయాలను సేకరించడం వారి అలవాటు. నిర్వాహణలో తనదైన ముద్రను వేసిన, తనతో పాటు సేవలు చేయు వారిపట్ల చాలా ప్రేమాభిమానాలను ప్రదర్శించే వారు. వారి కష్ట, సు:ఖాలలో పాలు పంచుకునే వారు. వారి ప్రేమానురాగాలు కేవలం వారి బంధుమిత్రులు , వారి వద్ద సేవ చేయువారి దరకే పరిమితం చేయకుండా వారి పొరుగు వారితో, రోగులతో, రోగుల బంధువులతో కూడ ఒకే విధముగా పంచేవారు. నిస్సహాయులకు సహాయం చేయునప్పుడు వారి గౌరవ మర్యాధలను దృష్టియందుంచుకొని వారికి ఆర్థిక సహాయం అందించేవారు. మేము హాస్పెటల్ రికార్డులను చాలా జాగ్రతగా భద్రపర్చేవారము. కాని వారి శాఖపరమైన రికార్డులను వారు భద్రపర్చినంత ఉత్తమముగా మరెవరు భద్రపర్చలేదు.

మరో మురబ్బి గారు ఫసీల్ అయాజ్ గారు ఇట్లు వ్రాసిరి: ఎంతో దయాధక్షిణ్యాలను చూపేవారు. 1989సం॥లో జామియాలో సేవలందిస్తున్న సమయంలో నేను నా కుటుంబ సమేతంగా రబ్వాకు నివాసం మార్చినాము. మేము వైద్యం కొరకు వెళ్ళిన ప్రతి సారి ఎంతో ఆధారభిమానాలతో వైద్యం చేసేవారు. ఒక జీవిత సమర్పితుని కుటుంబమునకు చెందిన వారైనందున నా భార్య, పిల్లలు ఎప్పుడు వారి ఆప్యాత అనురాగాలను చవిచూసేవారు. వారి తల్లి దండ్రుల పట్ల, వారి పిల్లల పట్ల ఎల్లప్పుడు జాగ్రతలు తీసుకునేవారు. నాకు నాలుగవ కూతురు పుట్టిన విషయం తెల్సి నా మూడవ కూతురు వారి వద్దకు వెళ్ళి మాకు ఒక సోదరుడు కావలని అడుగగా వారు చాలా ఆప్యాయతతో అందుకు మీరు అల్లాహ్‌తాలాతో దుఆ చేయుము అతడు మీకు సోదరున్ని ఇచ్చునని బుజ్జగించిరి. మరల మురబ్బి గారి శ్రీమతి గర్భము దాల్చినప్పుడు డా॥ స్వయంగా వారి కోసం దుఆ చేసిరి, నాలుగవ ఖలీఫా గారికి దుఆ కోసం లేఖ వ్రాసిరి. రబ్వాలో వారికి తెలిసిన ప్రతి ఒక్కరికి వారి కోసం దుఆ చేయగలరని సూచించేవారు. ఫలితముగా అల్లాహ్ తాలా వారికి కుమారుడిని అనుగ్రహించెను. కుమారుడు జన్మించిన వెంటనే డా॥ గారు స్వయంగా మా ఇంటికి వచ్చి నా మూడవ కూతురును తీసుకెళ్ళి చూడుము అల్లాహ్ తాలా మీకు సోదరుడిని ఇచ్చెనని చూపించెను. డిశ్చార్జ్ తరువాత తన కారులోనే నా శ్రీమతిని మా ఇంటి వద్ద వదిలి వెళ్ళిరి.

అహ్మదీయేతర రోగులు కూడ వారి వద్దకే వచ్చేవారు, ఒకసారి చిన్యోట్ నుండి అహ్మదీయేతర మౌల్వీ వారి వద్దకు వచ్చిరి, అతని భార్యకు సంతానం కలగడం లేదు, వారి చికిత్సతో అల్లాహ్ కరుణించి వారి శ్రీమతి గర్భము దాల్చెను, ఇప్పుడిక ఈ మౌల్వీ 9 నెలల వరకు నా ఆధీనంలోనే ఉండును, కావున వారికి నేను మంచిగా ప్రచారం చేయుటకు నిశ్చయించుకున్నట్లు వారే స్వయంగా తెల్పిరి.

మరల మన అరబి డెస్క్ ఇంచార్జ్ తహీర్ నదీమ్ గారు ఇట్లు తెల్పిరి: డాక్టర్ గారికి మందుల కన్న ఎక్కువ దుఆ పైనే నమ్మకం ఉండేది. నేను లండన్‌లో ఉన్న రోజులలో అనుకోకుండా క్లిష్టమైన పరిస్థితి ఎదురు కావడం వలన నా శ్రీమతికి ఆపరేషన్ చేయవలసి వచ్చినది. ఆ సమయంలో డాక్టర్ గారు స్వయంగా అల్లాహ్ తాలాతో ఓ అల్లాహ్! వీరు ఒక జీవిత సమర్పితుని శ్రీమతి, వీరి భర్త నీ కార్యము నిమిత్తము మరో ప్రాంతానికి వెళ్ళినాడు. కావున నీవు వీరిని కాపాడుమని రోదించుతూ దుఆ చేయగా అల్లాహ్ తాలా కృపాను సారంగా కొద్ది సమయంలోనే వారికి జరుగుచున్న రక్తస్రావం నిలిచిపోయినది. ఆపరేషన్ చేయకుండానే వారు స్వస్థత పొందిరి. డాక్టర్ గారి ఆతిథ్యం గూర్చి మరల నదీమ్ గారు ఇట్లు తెల్పిరి: అరబి ప్రోగాం అల్ హవారుల్ ముభాషిర్ కొరకు అరబ్ నుంచి వచ్చే అతిథులు గెస్ట్ హౌజ్ నం 53, లండన్‌లో బస చేసేవారు. అచట వీరు కూడ బస చేసేవారు. అరబ్ అతిథులు కూడ బస చేసేవారు. ఒక రోజు డా॥ గారు మీరు ధార్మిక సేవ చేయుచున్నారు. కావున మీకు నా చేతితో చేసిన పరాటను వడ్డించి మీరు చేస్తున్న జిహాద్‌లో నేను కూడ భాగస్వామిని కావలని భావిస్తున్నాని తెలుపుచు అందరికి పరాటలను వడ్డించిరి.

వారి చురుకుదనం, పరదాను గూర్చి జామియా రబ్వా ప్రిన్సిపల్ గారైన ముబష్షిర్ అయాజ్ గారు ఇట్లు తెల్పిరి: మన ఈ వైద్యురాలు పరదాను పాటిస్తు కూడ సైన్యములోని సైనికుని వలె పరుగెత్తుచు కనిపించేవారు. పరదాను అడ్డంకిగా భావించేవారికి వీరు గొప్ప ఆదర్శవంతులుగా నిల్చిరి. వారి స్టాఫ్ నర్స్ ఒక్కరు ఇలా వ్రాసిరి, వైద్యురాలు మృతి చెందినందుకు చాలా బాధ కల్గుచున్నది. వైద్యురాలు చాలా ఉత్తమ సుగుణాలు, నడవడిక గలవారు. మా అందరిని ప్రేమగా చూసుకునేవారు, పిల్లల వలె మమ్ము ప్రేమించేవారు. మా అవసరాలను గుర్తించి వాటిని తీర్చుటకు ప్రయత్నించేవారు. పేద వారు వచ్చినచో చిట్టి డబ్బులు కూడ తిరిగి ఇచ్చేవారు. మందులు కూడ ఉచితంగా ఇచ్చేవారు.

డా॥ సుల్తాన్ ముభష్షిర్ గారు ఇట్లు వ్రాసిరి. సదర్ అంజుమన్ అహ్మదియ్య క్వాటర్స్‌లోనే డా॥ గారు ఉండేవారు. మేముండేవారము. ఆ రోజులలో రబ్వాలో ఒక ప్రశాంత వాతవరణం ఉండేది. అందరు సరదాగా జీవనం గడిపేవారు. వీరు దోస్త్ ముహమ్మద్ షాహిద్ గారి కుమారులు. మౌలానా అబ్దుల్ మాలిక్ ఖాన్ గారికి కుమారులు లేనందున వారికి ఏదైన అవసరం ఉన్నచో, దుకాణం నుండి సరుకులు కావలసి వచ్చినచో సహాయం అందించమని దోస్తు ముహమ్మద్ షాహిద్ గారే వారి కుమారునికి బాధ్యత అప్పగించిరి. అందుకే వారి కుమారుడు మౌలానా గారి ఇంటికి వస్తూండే వాడు. అందువలన డా॥ గారికి కూడ సహాయం చేసేవారు. అందుకు డా॥ గారు వారు చేసిన సహాయంనకు కృతజ్ఞతలు తెలుపడమే కాకుండా వారి పిల్లలకు, వారి శ్రీమతికి, వారికి కూడ అప్పుడప్పుడు బహుమాలను ఇచ్చేవారు.

మరల వారు ఇట్లు వ్రాసిరి: వారి శాఖ గైనకాజిలో అధునాతన పరికారల సేకరణకు, ఉన్న సదుపాయాలను సమకూర్చుటకు, వారి వృత్తిలో మెళుకువలు నేర్చుకొనుటకు ప్రతి సంవత్సరము వారు లండన్ వెళ్ళేవారు. వారి స్వీయ ఖర్చుపై వచ్చేవారు. జమాఅత్ ఖర్చుపై వచ్చేవారు కాదు. ఇతరుల సహకారంతో నూతన మిషనరి కూడ తెచ్చేవారు. కొన్ని రోజుల క్రితమే జుబేదా బాని వింగ్ భాగంలో ఒక నూతన ఆపరేషన్ థియేటర్‌ను ఏర్పాటు చేయడమైనది. కాని వారు ఇంకా ఆ ఆపరేషన్ థియేటర్‌ను ప్రారంభించలేదు. ఇప్పుడు వైద్యులకు ఆ థియేటర్‌ను సక్రమముగా ఉపయోగించు అవకాశంను అల్లాహ్ తాలా కల్పించు గాక!. మొత్తానికి గైనకాలజి శాఖ ప్రారంభములో ఒక గది వరకే పరిమితమై ఉండేది, కాని నేడు అది ఒక థియేటర్ రూపంలో అభివృద్ధి చెందినది. అందుకు డా॥ గారి కృషి, పట్టుదల, వారి ఉత్తేజం చాలా వరకు కారణం.

వారి శాఖలో పని చేయుచున్న ఒక నర్సు జమీలా గారు ఇట్లు వ్రాసిరి: డా॥ గారి మరణ వార్త మాకు దు:ఖంను కల్గించినది. డా॥ గారు చాలా ఉత్తమురాలు, ఎల్లప్పుడు ఉత్సాహభరితంగా ఉండేవారు.మా అందరి పట్ల ప్రత్యేక శ్రద్ధను చూపేవారు. తమ పిల్లల వలే మమ్ము అమితంగా ప్రేమించేవారు. పేద రోగులు వచ్చినచో వారి వద్ద తీసుకున్న ప్రవేశ రుసుంను కూడ తిరిగి ఇచ్చేవారు. మందులు కూడ వారికి ఉచితంగా ఇచ్చేవారు. వారి శాఖలో పని చేయుచున్న మరో నర్సు ముసర్రత్ గారు ఇట్లు వ్రాసిరి. ఎంతో దయగల బోధకురాలు. నేను వారి వద్ద సుమారుగా 21 సం॥లుగా పని చేయుచున్నాను. ఎంతో అభిమానం గలవారు, కష్టాలలో ఆదుకునేవారు.

EDITOR
SYED RASOOL NIYAZ
SUB EDITOR: MOHAMMAD AKBAR
Mobile. :(+91) 9948692101
e-mail :badartel001@gmail.com
website:www.akhbarbadarqadian.in
:www.alislam.org

Title Code: PUNTEL00001
The Weekly **BADAR** Qadian
బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
Vol.1. Thursday 24 NOV 2016 Issue No.38

MANAGER
NAWAB AHMAD
Tel : (+91)-1872-224757
Mobile. : (+91) 94170-20616
e-mail :managerbadrqnd@gmail.com
ANNUAL SUBSCRIPTION:Rs.300/-

పెద్దల పట్ల గౌరవం, పిల్లల పట్ల ప్రేమను చూపించేవారు. రోగులతో దయాగుణంతో ప్రవర్తించేవారు. వారి బాధలను తన బాధలుగా భావించేవారు. శాఖలో గల వారందికి మానవసేవను గూర్చి, సుగుణాలను గూర్చి ఖిలాపత్ ఆదేశాలను తూచ తప్పక పాటించుటను గూర్చి వారు పదే పదే బోధించే వారు. వారి ద్వారా వైద్యము చేయించుకున్న ఒక అనారోగ్య మహిళ ఇట్లు వ్రాసిరి. ఒకసారి వారు నాకు చికిత్స చేసిరి. నేను మరబ్బీ గారి భార్యనైనందున నాపట్ల చాలా శ్రద్ధ తీసుకొనిరి. అల్ట్రా సౌండ్ చేయించవలసి యుండగా తమ సహాయకురాలితో అల్ట్రా సౌండ్ చేయించి తీసుకరమ్మని చెప్పిరి. అప్పుడు అక్కడ చాలా మంది యుండిరి. ఆ సహాయకురాలు వైద్యురాలు పంపిన ఈ మహిళను కూర్చోనబెట్టుటకు మరొక మహిళను కుర్చి నుండి లేపదలచెను. ఇంతలోనే ఆ కుర్చిలో కాదు, ఈ కూర్చిలో కూర్చొండ బెట్టమని వెనుక నుండి ఒక పిలుపు వచ్చినది. చూడగా బీద వ్యాది గ్రస్తురాలు నన్ను లేపినారని భావించకూడదని వైద్యురాలు స్వయంగా మరొక కుర్చి తీసుకొని వచ్చుచుండిరి. రోగులందరు సమానమే. ఆమె స్థితిని చూసికూర్చొ బెట్టాలని భావించుచు తమ రోగిని కూడ కూర్చోబెట్టిరి.

మరొక డాక్టర్ గారు ఇట్లు వ్రాసిరి: జమాఅత్ పట్ల చాలా పౌరుషం గలవారు. ఖిలాపత్ పట్ల చాలా అభిమానం గలవారు. తనతో పని చేసే తోటి డాక్టర్లను కూడ ఖిలాఫత్‌తో అనుబంధమును పెంచుకోవాలని, దుఆ కొరకు పదే పదే లేఖలు వ్రాయాలని ప్రోత్సహించేవారు. హుజూర్ గారికి దుఆ గూర్చి లేఖ వ్రాసిన ప్రతి సారి మమ్ము కూడ దుఆ కోసం లేఖ వ్రాయమనే వారు. మీ నుండి సమాధానం వచ్చినచో అందరికి చదివి వినిపించేవారు. వారి కన్నులలో ఉన్న ఆనందమును తమ పదాల ద్వారా బహిర్గతము చేసేవారు. ఆ ఆనందమే మన విశ్వాస పటిష్టతకు మూలమని కూడ తెల్పేవారు. వారు తమ జీవితాన్ని జమాఅత్‌కు అంకితము చేసి కేవలం వారి ప్రాపంచిక సుఖాలను వదులు కోవడమే కాకుండా వారిని గూర్చి తెల్పుచు మమ్ము కూడ జీవితమును అంకితము చేయమని సూచించేవారు. వారితో పని చేసేవారికి ప్రతి రోజు వారి విశ్వాసం పటిష్టము చెందుతూ ఉంటుంది. హృదయంలో జీవిత అంకిత భావం పెల్లుభీకుతుంది.

ఖిలాఫత్‌తో వారికి ఉన్న అనుబంధమును, ఖిలాఫత్ పట్ల వారు చూపించే విధేయతను గూర్చి మన ప్రెస్ కమిటికి చెందిన ఆబిద్ ఖాన్ గారు నాకు ఒక లేఖలో ఇట్లు వ్రాసిరి. డా॥ గారు వారితో ఇలా అనేవారు, ఒకవేళ ఖలీఫా గారి నోటి వెంట ఏదైన మాట వెలువడినను, దానిని వారు ఒక ఆదేశముగా ప్రకటించకున్నను నేను మాత్రం ఆ మాటను కూడ వారి ఆదేశముగానే భావిస్తాను, ఆ అంశంపై ఆచరిస్తుంటాను. ఖలీఫా గారి పట్ల వారిలో గల విధేయత, విశ్వాసంనకు ఇది ఒక ఉదా॥. అనేకులు వారి సుగుణాలను కొనియాడుతు వ్రాసినారు, వాటి నన్నింటిని ఇక్కడ వివరించడం సాధ్యము కాదు. ఒక మహిళ ఇలా వ్రాసిరి. ఒకసారి నేను హాస్పెటల్ వెనుక నున్న నా ఇంటి నుండి మహిళ కార్యలయమునకు వెళ్ళు చుండగా జమాఅత్ పనిపై, జమాఅత్ వాహనంలో వెళ్లుచున్న డా॥ గారు నన్ను ఎక్కడికి వెళ్ళుచున్నారని ప్రశ్నించిరి. అందుకు మహిళ కార్యలయములో ఫలాన డ్యూటి కోసం వెళు ళ్ళచున్నాని తెలుపగా డా॥ గారు వెంటనే తన డ్రైవర్‌తో ముందు వీరికి కార్యలయము వద్ద వదలి పెట్టిరమ్ము. నేను జమాఅత్ వాహనంను ముందుగా జమాఅత్ కోసం పని చేసే వారికే ఉపయోగిస్తానని డా॥ గారు తెల్పిరి.

వారి కుతూరు నుద్రత్ ఆయిషా గారిట్లు తెల్పిరి: నా తల్లి ఒక ఆదర్శ వంతురాలైన మాతృమూర్తి, ప్రగాఢముగా ప్రేమించేవారు, నా కోసం నా పిల్లల కోసం ఎల్లప్పుడు దుఆలు చేసేవారు. ఎప్పుడైనా ఏదైన కష్టము వచ్చినచో వెంటనే తల్లికి ఫోన్ చేసి నేను నిశితముగా ఉండే దానిని. అల్లాహ్ తాలా కృపానుసారం తరువాత ఆ పని కూడ సులభతరమయ్యేది. నీవు కృతజ్ఞతతో సాష్టంగము సల్పుమని నాతో తెల్పేవారు. సేవలో అతిగా నిమగ్నమై యున్నను నా పట్ల సంరక్షణ, శిక్షణలో చాలా ముఖ్యమైన భూమికను పోషించారు. ఎంత ఉత్తేజము, ధైర్యవంతురాలనగా తల్లి తండ్రిగా వారు నన్ను పోషించినారు. కూతురుకు సరిగా సేవ చేయలేక పోయానని ఎప్పుడైనా వారు భావించినప్పుడు పని భారం వలన ఎక్కువ సమయం ఇవ్వలేక పోయానని వారు అనేవారు. కాని వెంటనే మానవ సేవలో గడిపిన సమయం చాలా విలువైనదని, అల్లాహ్ తాలా నా సంతానపు పనులు స్వయంగా తానే చేయునని కూడ వారు విశ్వాసంతో అనేవారు. మీ తాతా గారు మాకు రెండు విషయాలను బోధించేవారని పదే పదే గుర్తుచేసేవారు. ఒకటి అల్లాహ్ తాలాపై పూర్తి విశ్వాసం. రెండవది ఖిలాఫత్ పట్ల అభిమానం. ఆ ఉపదేశములనే నేను మీకు చేయుచున్నాని తెల్పేవారు. ఎల్లప్పుడు అల్లాహ్ తాలాపై నమ్మకంను కల్గి యుండుము. ఖిలాఫత్ పట్ల అభిమానంను కల్గి యుంటు తమ సంతానాన్ని కూడ ఖిలాఫత్‌తో అనుసంధానము చేయుము. వారు మరల ఇలా వ్రాసిరి. ఖిలాఫత్ పట్ల చాలా అభిమానం గలవారు. వారు అనారోగ్యమునకు గురి అయినప్పుడు వెంటిలేటర్ అమర్చాని సూచించగా, ముందుగా వారు నమాజ్ సల్పిరి. నా ముభైల్ ఫోన్ ద్వారా ఖుర్ఆన్ పారాయణం చేసిరి. ఆ తరువాత ఇక పెన్ను , ఒక పేపరు తీసుకొని అందులో ఖలీఫా గారికి పదే పదే దుఆ కొరకు లేఖలు వ్రాయమని వ్రాసిరి. నేను మా అమ్మలో జమాఅత్ పట్ల ప్రేమను, సేవ పట్ల ఉత్సాహంను అధికముగా చూసాను. ఫజ్లే ఉమర్ హాస్పెటల్‌లో అమ్మ ఒక గది నుండి తన వైద్యంను ప్రారంభించెను. అందులో ఒక వైపు సాధారణ టేబుల్, మరొ ప్రక్కన వారి పరికరాలు ఉండేవి. వారి కృషి, పట్టుదల దుఆల వలన వారికి వైద్యం చేయుటకు ఒక భవనమే లభించినది. వారు తమ సహచరులతో కలసి ఒక యూనిట్‌నే ఏర్పాటు చేసినారు. మందులు కొనుటకు స్వయంగా వారే లాహోర్, ఫైస్లాబాద్‌కు వెళ్ళేవారు. కొన్ని ప్రయాణాలలో నేను కూడ వారికి తోడు ఉన్నాను. దుకాణాల నుండి అంచనాలు తీసుకొని ఆ తరువాత తక్కువగా లభించే చోటు నుండి కొనుగోలు చేసేవారు.

నుద్రత్ ఆయిషా గారు మరల ఇట్లు తెల్పిరి. ఒకసారి నా కూతురు ఆలియా15 రోజుల కొరకు రబ్వా వచ్చిరి. నీ టైప్ స్పీడ్ చాలా బాగుంది. టైపింగ్‌లో సహయపడుమని వారు ఆమేను కూడ తమ పనిలో సహకారం కొరకు చేర్చుకొనిరి. జమాఅత్ సేవ చేయుట ఒక అనుగ్రహము కావున నీవుకూడ ఈ అనుగ్రహము నుండి లాభము పొందుమని సూచించేవారు. వారు సేవకు ఎంత ప్రాధాన్యతను ఇచ్చే వారనగా, అనారోగ్య సమయంలో కూడ హాస్పటల్ పేరు వినగానే వారి ముఖములో చిరునవ్వు చిగురించేది. నిస్పృహలో కూడ వారు హస్పటల్, ఆపరేషన్ థియేటర్, సామాగ్రిని తయారు చేసే కంపనీల పేర్లు చెప్పేవారు. వాటిని విని ఆంగ్ల నర్సులు ఆశ్చర్యపోయి ఏమంటున్నారని ప్రశ్నించేవారు. అల్లాహ్ తాలాపై వారికి దృఢ విశ్వాసం గలదు. వ్యాది వలన కొన్ని రోజుల వరకు వారు మాట్లడలేకుండిరి. స్పీకింగ్ వ్యాల్యూ అమర్చిన తరువాత ఓ నా కుతురా! అల్లాహ్‌పైనే భారం వేయుమని అనేవారు. నేను రోదిస్తుండగా కనులతో అల్లాహ్ వైపు సంజ్ఞ చేసేవారు.

అల్లాహ్ తాలా వీరి కుమార్తెకు కూడ సహనంను, ధైర్యమును ప్రసాదించును గాకా! ఆమెకు వారి తల్లి చేసిన ఉపదేశములను, వారు ఆశించిన ఆశయములను పూర్తి చేయుటకు అల్లాహ్ తాలా శక్తిని అనుగ్రహించు గాక!. అల్లాహ్ తాలా ఈ బాలికను, వారి సంతానంను కూడ తన రక్షణలో చేర్చుకొను గాక!. వారి స్థాయిని పెంచును గాక!. అదే విధముగా సేవ చేయువారిని, విశ్వసనీయతతో పని చేసే వారిని, జమాఅత్‌తో ముడిపడి యుండేవారిని, ఖిలాఫత్‌నకు విధేయులుగా యుండే వైద్యులను ఫజ్లే ఉమర్ ఆసుపత్రికి ప్రసాదించుగాక!. ప్రస్తుతం పని చేసేవారిని కూడ మిక్కిలి పని చేయు అవకాశంను కల్పించును గాక!. (ఆమీన్).

జుమా తరువాత నేను వీరివురి పరోక్ష జనాజ నమాజ్‌ను చదువించెదను.

❁ ❁ ❁




Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz